RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 11 సంచిక : 97 గురువారం 20 - 11 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయున వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ

## కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు

- ఇందిరమ్మ చీరల పంపిణీ ప్రారంభం
- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ
- స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించిన సీఎం రేవంత్
- ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నివాళులర్పించిన సీఎం రేవంత్‌రెడ్డి
- ఇందిరాగాంధీ విగ్రహానికి నివాళు లర్పించిన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొన్నం, పొంగులేటి , మంత్రులు సీతక్క కొండా సురేఖ
- మండల కేంద్రాల్లో ఘనంగా పండుగ వాతావరణంలో చీరల పంపిణీ జరగాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు
- చీరల పంపిణీ కోసం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలన్నారు



రాష్ట్రంలో స్వయం సహాయ సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ మొదలైంది. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించి పలువురు మహిళలకు చీరలను పంపిణీ చేశారు. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా అంతకు ముందు నెక్లెస్ రోడ్‌లో ఆమె విగ్రహానికి సీఎం నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వాకిటి శ్రీహరి పాల్గొన్నారు.

**కోటి మంది మహిళలకు చీరలు :** తెలంగాణ వ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. నేటి నుంచి తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవం (డిసెంబరు 9) నాటికి గ్రామీణ ప్రాంతాల్లో చీరల పంపిణీ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. రెండో దశలో మార్చి 1 నుంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) వరకు పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు అందజేస్తారు.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా చీరల పంపిణీ జరుగుతోందని - మిగతా 2 లో

### పార్టీ కార్యకర్తలకు

## హెచ్చరిక



- పార్టీ కార్యకర్తలకు బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరిక
- ఇష్టారీతిన కామెంట్ చేస్తే సస్పెండ్ చేస్తామన్న రామచందర్ రావు
- బీజేపీపై ఎవరు పోస్టులు పెట్టినా కౌంటర్ ఇవ్వాలని సూచన
- బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరిక

పార్టీ కార్యకర్తలు ఇకపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేస్తే సస్పెండ్ చేస్తామని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు హెచ్చరించారు. హైదరాబాద్ నగరంలోని - మిగతా 2 లో

### తెలంగాణ

## విద్యార్థులకు గుడ్ న్యూస్

2 లో

- వాట్సాప్‌లో 'మీసేవ' సేవలు ప్రారంభం
- ఇకపై వాట్సాప్‌లోనే ఎస్ఎస్‌సీ, ఇంటర్, పీజీ హాల్ టికెట్లు డౌన్‌లోడ్
- 8096958096 నంబర్ ద్వారా 24 గంటలూ అందుబాటులో సేవలు
- త్వరలో తెలుగు, ఉర్దూ భాషల్లోనూ సేవలను అందించనున్న ప్రభుత్వం
- వాయిస్ కమాండ్ ఫీచర్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడి

## జైలులో ఉగ్రవాదిని చితకబాదిన ఖైదీలు

- గుజరాత్ లోని సబర్మతి జైలులో ఘటన
- హైదరాబాద్ కు చెందిన ఉగ్రవాది అహ్మద్ కు గాయాలు
- ప్రసాదంలో విషం కలిపి అమాయకులను చంపాలని చూసిన అహ్మద్



2 లో

### ప్రకృతి వ్యవసాయంలో

## గ్లోబల్ హబ్‌గా భారత్

- కోయంబత్తూర్ సభలో ప్రధాని మోదీ
- తమిళనాడు పర్యటనలో ప్రధాని మోదీ
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి 21వ విడత నిధులను ప్రధాని నరేంద్ర మోదీ విడుదల చేశారు
- ప్రకృతి వ్యవసాయం స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు
- రైతులు చేతులెత్తి తమ టవల్‌ను ఊపుడం చూస్తే బిహార్ గాలులు తన కంటే ముందే తమిళనాడులో వీచినట్లుగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు



ప్రకృతి వ్యవసాయంలో భారత్ ప్రపంచానికి హబ్‌గా మారుతుందని ప్రధాని నరేంద్ర మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు. ఇది స్వదేశీ విధానమని, సంప్రదాయంగా వస్తోందని మోదీ వివరించారు. రైతులు ఏడాదికి ఒక ఎకరం చొప్పున క్రమంగా ప్రకృతి - మిగతా 2 లో

## పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు


- పాల్గొన్న ప్రధాని మోదీ,చంద్రబాబు, పవన్
- భూమిపై మనం చూసిన దైవ స్వరూపం సత్యసాయి బాబా అని కొనియాడిన చంద్రబాబు
- విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు
- ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పేర్కొన్న పవన్
- సచిన్ తెందూల్కర్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు



విశ్వశాంతి, సర్వమానవ సంక్షేమమే సత్యసాయి బాబా మార్గమని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం ఆయనని కొనియాడారు. పుట్టపర్తిలో నిర్వహించిన సత్యసాయి శత జయంత్యుత్సవాల్లో కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు.మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రపంచమంతా ప్రేమను పంచిన మహానుభావుడు సత్యసాయి బాబా అని తెలిపారు. విదేశాలకు వెళ్తే చాలా మంది ఆయన గురించి చెప్పేవారు. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. 102 విద్యాలయాలు నెలకొల్పారు. ఎన్నో వైద్యాలయాలు స్థాపించారు.సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలి: - మిగతా 2 లో

## ఏపీ ఏజెన్సీలో మరో ఎన్‌కౌంటర్

- ఏడుగురు మావోయిస్టుల మృతి
- ఏపీ ఏజెన్సీలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మృతి
- మీడియాకు వివరాలు వెల్లడించిన ఏపీ ఇంటెలిజెన్స్ ఏడీజీ మహేశ్‌చంద్ర లడ్డా



2 లో

### ఎన్ని అడ్డంకులు వచ్చినా

## నదుల అనుసంధానం చేసి తీరుతాం

- ముఖ్యమంత్రి చంద్రబాబు
- ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఆ హామీ నెరవేర్చుతాం
- కడప జిల్లా కమలాపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన
- ఎన్ని అడ్డంకులు వచ్చినా నదుల అనుసంధానం చేసి తీరుతామని స్పష్టం
- 'అన్నదాతా సుఖీభవ' కింద రైతులకు రెండో విడత నిధుల విడుదల
- ప్రతి ఎకరాకు నీరందించి ఏపీని కరవు రహితంగా మారుస్తామని ప్రకటన
- సూపర్ సిక్స్ హామీలను నిలబెట్టుకున్నామని వెల్లడి



ఎన్ని సవాళ్లు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సరే, రాష్ట్రంలో నదుల అనుసంధానం పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించి తీరుతామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. వైఎస్సార్ కడప జిల్లాలోని కమలాపురం నియోజకవర్గం, పెండ్లిమర్రి గ్రామంలో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక' నుంచి 'అన్నదాతా సుఖీభవ' పథకంలో భాగంగా పీఎం కిసాన్ రెండో విడత నిధులను ఆయన రైతుల ఖాతాల్లోకి విడుదల చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగిస్తూ, రైతుల సంక్షేమం, - మిగతా 2 లో

## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు

- రైతుల ఖాతాల్లోకి నేరుగా జమ అయిన నిధులు
- అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ రెండో విడత నిధులు విడుదల
- రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతులకు రూ.3,200 కోట్లు కేటాయింపు
- ఒక్కో రైతు ఖాతాలో రూ.7 వేల చొప్పున జమ చేసిన ప్రభుత్వం
- తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించారు
- పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు



ఆంధ్రప్రదేశ్ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రెండో విడత నిధులను ముఖ్యమంత్రి చంద్రబాబు విడుదల చేశారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా పెండ్లిమర్రిలో ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ఆయన ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని 47 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా రూ.3,200 కోట్లు జమ అయ్యాయి.కడప జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో పర్యటించిన సీఎం చంద్రబాబు, తొలుత 'మన గ్రోమోర్' ఎరువుల కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ స్థానిక రైతులతో కాసేపు ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ నుంచి నిధులను విడుదల చేశారు. ఈ పథకం కింద అర్హులైన ప్రతి రైతు ఖాతాలో - మిగతా 2 లో

# సంపాదకీయం

## మాయమైపోతున్న మనిషి



మనిషి నడక చిత్రంగా ఉంటుంది. అతను ముందుకు వెడుతున్నాననుకుంటాడు, కానీ అతనికి తెలియకుండానే అడుగులు వెనక్కి పడుతూ ఉంటాయి. అది తెలుసుకునే లోపల జరగాల్సిన నష్టం జరిగిపోతూ ఉంటుంది. ఉదాహరణకే చూడండి: మనిషి పుడుతూనే మనిషి కాలేదు. ఇతర జంతుజాలంలానే తనూ పుట్టాడుబీ తనలాంటివాళ్ళతో గుంపు కట్టాకే మనిషయ్యాడు, పదిమందిలో ఒకడిగా ఉంటేనే తనకూ, పదిమందికీ కూడా భద్రత అని తెలుసుకున్నాడు. గణంగా మారాడు, సమాజంగా ఎదిగాడు, రాజ్యంగా అవతరించాడు, సామ్రాజ్యంగా విస్తరించాడు. మళ్ళీ తనే దేశంగా మారే క్రమంలో సరిహద్దులు గీసుకుని సాటి మనుషుల్ని దూరం పెట్టే తిరోగమనమూ చిత్తగించాడు. మనిషి హోమోసేపియన్స్ పేరిట ఆధునిక మానవుడిగా అవతరించే నాటికే ఈ భూగోళం సువిశాలం. భూమ్మీద మానవ జనాభా లక్షల సంఖ్యకు చేరడానికి కూడా చాలా కాలం పట్టిందని శాస్త్రవేత్తలు అంటారు. మనుషుల గుంపుల మధ్య అనంతమైన దూరం ఉండేది. ఆ దూరాన్ని తరించడానికి కాలాన్ని జయించవలసివచ్చేది. ఆయుర్దాయం ముప్పై, నలభయ్యేళ్ళను మించేది కాదు కనుక, అందుకొక జీవితకాలం కూడా చాలేది కాదు. గణాల మధ్య అల్లుకున్న బంధుత్వాలు, ప్రేమలు, స్నేహాలు దూరాల్ని చెరిపి మనుషులను మానసికంగా దగ్గర చేసేవి. పసిఫిక్ మహాసముద్రంలోని ట్రోబ్రియాండ్ దీవిజనం నౌకల మీద వెళ్ళి వెయ్యి మైళ్ళదూరంలో ఉన్న గణబంధువుల్ని కలిసి వాళ్ళకు కానుకలు ఇచ్చి రావడాన్ని ఒక పవిత్రమైన యజ్ఞంలా ఎలా జరిపేవారో ప్రముఖ మానవ శాస్త్రవేత్త బోనిస్లా మలినోవ్‌స్కీ రాస్తాడు. విచిత్రంగా, వాటికి 'కులయాత్ర'లని పేరు. తరగని దూరాలు ఉన్నప్పుడు మానసికంగా మమతలు పెంచుకుంటూ దగ్గరగా ఉన్న మనుషులు, దూరాలు మాయమై భౌతికంగా దగ్గరగా ఉన్నా కూడా దూరమయ్యే స్థితికి చేరుకున్నారు. మహానగరాలు, పట్టణాలలో బహుళ అంతస్తుల గృహ సము దాయాల్లో ఏళ్ల తరబడిగా కలసి ఉంటున్నా ఒకరికొకరు తెలియని పరిస్థితికి వచ్చారు. తమ ఉమ్మడి భద్రత కోసం, తమను కలిపి ఉంచడం కోసం తమే సృష్టించుకున్న వ్యవస్థలే తమను విడదీసేవయ్యాయి. బ్రిటిష్ ఏలుబడిలో న్యాయస్థానాల ఏర్పాటు జరిగిన తర్వాత చిన్నాచితకా వివాదాలపై కూడా కోర్టుకు వెళ్ళడం ఎలా వేలంవెర్రిగా మారిందో, చివరికది కుటుంబ సభ్యుల్లోకి కూడా పాకి ఉమ్మడి కుటుంబ వ్యవస్థను ఎలా ఛిద్రం చేసిందో ఆ కాలపు ఉదంతాలు కళ్ళకు కట్టిస్తాయి. ఓ కుటుంబంలో ఆస్తి తగాదా పుట్టి ఏకంగా తల్లీ, కొడుకులే కోర్టు కెక్కారట. వాయిదాకు పొరుగూరు వెళ్లవలసి వచ్చి నప్పుడు ఇద్దరూ కలిసే వెళ్ళేవారట.ఒకే సత్రంలో దిగేవారట. కొడుకు బయట ఎక్కడా భోజనం చేయడు కనుక తల్లే వండిపెట్టేదట! రాను రాను, శాస్త్రసాంకేతిక విజ్ఞానాల చేతిలో మనుషులు మరబొమ్మలయ్యారు. బంధుత్వాలూ, స్నేహాలూ ముఖాముఖీ అభివ్యక్తికి దూరమై మొబైల్ తెరకు పరిమితయ్యే పలకరింపులవుతున్నాయి.సాహిత్య రంగానికే వస్తే, 'పాట' దశను దాటి 'రాత' దశకు చేరడాన్ని పురోగమనంగా చెప్పుకోవడం పరిపాటి అయింది. కానీ నిజానికి పాటే కాదు, ఆట కూడా సమూహ చింతన నుంచి, సమష్టి చైతన్యం నుంచి పుడితేబీ రాత వైయక్తిక స్పందన నుంచి పుట్టింది. సమూహం నుంచి విడివడి మనిషి ఒంటరి అయ్యే ఆ పరిణామాన్ని పురోగమనమనాలో, తిరోగమనమనాలో తేల్చుకోలేక పోవడమే మానవ జీవనంలోని మహా వైచిత్రులలో ఒకానొకటి.'మాయమైపోతున్నడమ్మా మనిషన్నవాడూ/మచ్చుకైనా లేడు చూడూ' అనే పాట కొద్ది రోజులుగా తెలుగునాట వాడవాడలా వినిపిస్తూ, గుండె గుండెనూ తట్టిలేపడం చూశాం. తనే నిలువెత్తు పాటగా మారి, జనంలోకి వెళ్ళి, మనిషి మనిషిలో మోగి హఠాత్తుగా మన మధ్య నుంచి మాయమైన మనకాలపు పాటల గంధర్వుడు అందెశ్రీ కట్టిన పాట అది.'ఆత్మీయ బంధాల ప్రేమ సంబంధాల దిగజారుతున్నడోయమ్మా... అవసరాలకు మనిషి సృష్టించిన రూపాయి చుట్టూ తిరుగుతున్నడమ్మా... కదిలె విశ్వం తనా కనుసన్నలో నడువా, కనుబొమ్మ లెగరేసి కాలగమనం లోన' మనిషి మాయమై పోతున్నడమ్మా అని హెచ్చరిస్తున్న ఆ పాట నిజానికి సందేశ పరంగా మానవ జాతీయ గీతాలలో ఒకటి కాదగినదీ, విశ్వవేదిక మీద వినిపించవలసినదీ.

## అన్నదాత నిధులు విడుదల చేసిన చంద్రబాబు




**మొదటిపేజీ తరువాయి –** రూ.7 వేల చొప్పున జమ అయినట్లు అధికారులు తెలిపారు.ఇదే సమయంలో, ఈ పథకంలోని కేంద్ర ప్రభుత్వ వాటా అయిన పీఎం కిసాన్ సమ్మాన్ నిధి నిధులను ప్రధాని నరేంద్ర మోదీ తమిళనాడులోని కోయంబత్తూర్ నుంచి విడుదల చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అందిస్తున్న ఈ ఆర్థిక సహాయం రైతులకు పెట్టుబడి ఖర్చులకు అండగా నిలుస్తుందని ప్రభుత్వం పేర్కొంది.

## జైలులో ఉగ్రవాదిని చితకబాదిన ఖైదీలు

**మొదటిపేజీ తరువాయి –** ఆముదం గింజల నుంచి అత్యంత ప్రమాదకర విషం (రైసిన్) తయారు చేసి అమాయకుల ప్రాణాలు తీయాలని చూసిన ఉగ్రవాది అహ్మద్ మొహియుద్దీన్ సయ్యద్ పై జైలులో దాడి జరిగింది. అహ్మద్ ను యాంటీ టెర్రరిస్ట్ స్క్వాడ్ (ఏటీఎస్) పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తరలించిన విషయం విదితమే.ప్రస్తుతం అతడు గుజరాత్ లోని సబర్మతి జైలులో హైసెక్యూరిటీ బ్యారక్ లో ఉన్నాడు. అయితే, ఏం జరిగిందనే విషయంపై పూర్తి సమాచారం లేనప్పటికీ అహ్మద్ పై తోటి ఖైదీలు దాడి చేసి తీవ్రంగా కొట్టారని తెలుస్తోంది. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని, ఖైదీలు ఎందుకు దాడి చేశారనే విషయంపై ఆరా తీస్తున్నట్లు జైలు అధికారులు తెలిపారు.ఖైదీలు మూకుమ్మడిగా దాడి చేయడంతో అహ్మద్ ప్రాణాలు కాపాడేందుకు పోలీసులు జోక్యం చేసుకోవాల్సి వచ్చిందని సమాచారం. దాడి గురించిన సమాచారం అందిన వెంటనే గుజరాత్ యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ బృందం సబర్మతి జైలుకు చేరుకుంది. దాడి ఎలా, ఎందుకు జరిగిందనే అంశంపై దర్యాప్తు ప్రారంభించింది.

## పార్టీ కార్యకర్తలకు హెచ్చరిక



**మొదటిపేజీ తరువాయి –** పార్టీ ప్రధాన కార్యాలయంలో లీగల్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో బీజేపీపై ఇతర పార్టీలు ఎవరు పోస్టులు పెట్టినా ప్రతి కార్యకర్త కౌంటర్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు నకిలీ ఖాతాలతో బీజేపీ మీద పోస్టులు పెడుతున్నాయని ఆయన అన్నారు. తమపై తప్పుడు వార్త రాసిన పత్రికపై రూ. 5 కోట్ల పరువు నష్టం దావా వేశామని అన్నారు. బీజేపీ నాయకులు, కార్యకర్తల మీద ఇష్టారీతిన పోస్టులు పెడుతున్నారని ధ్వజమెత్తారు. బీజేపీపై తప్పుడు పోస్టులు పెడితే కేసులు పెడతామని హెచ్చరించారు. బీజేపీ చిల్లర రాజకీయాలకు భయపడదని ఆయన అన్నారు.

# ఎన్ని అడ్డంకులు వచ్చినా నదుల అనుసంధానం చేసి తీరుతాం

**మొదటిపేజీ తరువాయి –** వ్యవసాయాభివృద్ధి, నీటిపారుదలపై ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు.గత జనవరి 19న 'రా కదిలి రా' కార్యక్రమానికి కమలాపురం వచ్చినప్పుడు ప్రజలు చూపిన ఉత్సాహం అద్భుతమని గుర్తుచేసుకున్నారు. ఇప్పటికీ వారిలో అదే ఉత్సాహం కనిపిస్తోందని కొనియాడారు. కడప గడ్డపై మహానాడును విజయవంతం చేసి తెలుగుదేశం పార్టీ సత్తాను నిరూపించారని స్థానిక నేతలను, కార్యకర్తలను అభినందించారు. ఎన్నికల ముందు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీల అమలుపై కొందరు సందేహాలు వ్యక్తం చేసినా, వాటన్నింటినీ 'సూపర్ హిట్' చేసి చూపించామని అన్నారు. "గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రం ఆర్థికంగా విధ్వంసానికి గురైంది. అయినా, ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటివరకు 46.85 లక్షల మంది రైతులకు రూ.14 వేల చొప్పున వారి ఖాతాల్లో జమ చేశాం. ఇది రైతుల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం" అని చంద్రబాబు తెలిపారు.వ్యవసాయ రంగంలో రైతులు ఆధునిక పద్ధతులు అలవర్చుకోవాలని సీఎం సూచించారు. "నేనూ రైతు బిడ్డనే. మా నాన్నకు పొలం పనుల్లో సాయం చేసేవాడిని. పాత పద్ధతుల్లోనే సాగు చేస్తామంటే నష్టాలు తప్పవు. డిమాండ్ ఆధారిత పంటలు పండించాలి. మన పంటలను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదగాలి. అప్పుడే వ్యవసాయం లాభసాటిగా మారుతుంది" అని ఆయన అన్నారు. రైతుల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన పంచసూత్రాలను పాటిస్తే సమస్యలు పరిష్కారమవుతాయని భరోసా ఇచ్చారు.రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకే తాను పొత్తు రాజకీయాలు చేశానని, డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి వేగవంతంగా సాగుతుందని చంద్రబాబు వివరించారు. "ఆంధ్రప్రదేశ్‌ను కరవు రహిత రాష్ట్రంగా మార్చడమే నా ఏకైక సంకల్పం. కృష్ణా, గోదావరి సహా అన్ని నదులను అనుసంధానించి, రిజర్వాయర్లను నింపగలిగితే ఒక ఏడాది వర్షాలు లేకపోయినా ఇబ్బంది ఉండదు. చెరువులు నింపాలి, భూగర్భ జలాలను పెంచాలి. భూమిని ఒక పెద్ద జలాశయంగా మార్చాలి" అని తన దార్శనికతను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, జిల్లా అధికారులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి పర్యటనతో స్థానిక ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి.

# పుట్టపర్తి సత్యసాయి బాబా శతజయంత్యుత్సవాలు

**మొదటిపేజీ తరువాయి –** అంతేకాకుండా దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోందని చంద్రబాబు తెలియజేశారు. ట్రస్ట్‌కు 7లక్షల మందికి పైగా వాలంటీర్లు ఉన్నారు. ప్రభుత్వాల కంటే వేగంగా సత్యసాయి స్పందించేవారు. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి. సత్యసాయి చూపిన మార్గంలో ముందుకెళ్లాలని సీఎం చంద్రబాబు అన్నారు."మానవసేవే మాధవసేవ అని సత్యసాయి నమ్మి ఆచరించారు. దాదాపు 140 దేశాల్లో 200 కేంద్రాల్లో సత్యసాయి ట్రస్ట్ సేవలందిస్తోంది. దాదాపు 1600 గ్రామాల్లో 30 లక్షల మందికి తాగునీరు అందించారు. భూమిపై మనకు తెలిసిన మనం చూసిన దైవస్వరూపం సత్యసాయి. ఆయన ప్రేమ సిద్ధాంతాన్ని మనమంతా అర్థం చేసుకోవాలి.సత్యసాయి చూపిన మార్గంలో అందరూ ముందుకెళ్లాలి". **-చంద్రబాబు,సీఎం**

విదేశాల్లో సైతం సత్యసాయి భక్తులను చూశానన్న పవన్: ప్రపంచానికి వెలుగులిచ్చే అరుదైన, ఆధ్యాత్మిక శక్తి సత్యసాయి అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అన్నారు. అత్యంత వెనకబడిన అనంతపురం జిల్లాలో ఆయన పుట్టడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను చూశానని పవన్ పేర్కొన్నారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడని పవన్ వెల్లడించారు.సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఆలోచించారని పవన్ గుర్తు చేశారు. జల్‌జీవన్ మిషన్ తరహాలో ఆయన అప్పట్లోనే అన్ని ఏర్పాట్లను చేశారు. అలాంటి సేవా తత్పరత ఆయనది. సచిన్ తెందూల్కర్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. వారిలో ఐఏఎస్‌లు కూడా ఉండటం గమనార్హం. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు.



"అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో సత్యసాయిబాబా జన్మించడం ప్రత్యేకమైన ఆనందాన్ని కలిగిస్తోంది. విదేశాల్లో చాలా మంది సత్యసాయి భక్తులను నేను చూశాను. సామాన్యుడికి తాగునీరు అందివ్వాలని సత్యసాయి ఎప్పుడూ ఆలోచించేవారు. ఆధ్యాత్మిక తేజస్సు, విశ్వప్రేమ ఉన్న మహానుభావుడు సత్యసాయిబాబా. సచిన్ తెందూల్కర్‌తో పాటు ఎంతో మంది ప్రముఖులను ఆయన ప్రభావితం చేశారు. భవిష్యత్తులో సత్యసాయి స్ఫూర్తిని కొనసాగిస్తాం". **-పవన్ కల్యాణ్, డిప్యూటీ సీఎం**

# ఏపీ ఏజెన్సీలో మరో ఎన్‌కౌంటర్

**మొదటిపేజీ తరువాయి –** ఏపీ ఏజెన్సీలోని మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మరోసారి ఎదురుకాల్పులు జరిగాయి. బుధవారం తెల్లవారుజామున భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఏడుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారిగా తెలుస్తోంది. మృతుల్లో మావోయిస్టు అగ్రనేత దేవ్‌జీ ఉన్నట్లు సమాచారం. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో భద్రతా బలగాల కూంబింగ్ కొనసాగుతోంది. మృతదేహాలను రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌ను ఏపీ ఇంటెలిజెన్స్ డీజీ మహేశ్‌చంద్ర లడ్డా ధ్రువీకరించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు అందాల్సి ఉందని చెప్పారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మిగిలిన మావోయిస్టులు లొంగిపోవడం



మంచిదన్నారు.ఆయుధాలు, పేలుడు పదార్థాలు స్వాధీనం : "ఛత్తీస్‌గఢ్, తెలంగాణ నుంచి ఏపీకి రావడానికి మావోయిస్టులు ప్రయత్నిస్తున్నారు. పటిష్ఠ నిఘా ఏర్పాటు చేసి కదలికలను గమనిస్తున్నాం. నవంబరు 17న ఒక ఆపరేషన్ లాంచ్ చేశాం. 18న ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎదురుకాల్పులు జరిగాయి. సెంట్రల్ కమిటీ మెంబర్ హిడ్మా మద్వీతో పాటు మరో ఐదుగురు మావోయిస్టులు హతమయ్యారు. మరోవైపు ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో 50 మందిని అరెస్టు చేశాం. వీరిలో స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్లు ముగ్గురు, ప్లాటూన్ మెంబర్లు 23 మంది, డివిజనల్ కమిటీ మెంబర్లు ఐదుగురు, ఏరియా కమిటీ మెంబర్లు 19 మంది ఉన్నారు. ప్రజలకు ఎక్కడా హాని జరగకుండా ఈ అరెస్టులు చేశాం. దొరికిన మావోయిస్టుల ను ౦చి భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలు కూడా స్వాధీనం చేసుకున్నాం. మంగళవారం జరిగిన మారేడుమిల్లి ఎన్‌కౌంటర్ తర్వాత కొందరు మావోయిస్టులు పారిపోయారు. వారిని కూడా పట్టుకునేందుకు బృందాలు రంగంలోకి దిగాయి" అని ఏడీజీ తెలిపారు.

# కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు

**మొదటిపేజీ తరువాయి –** మండల కేంద్రాల్లో ఘనంగా జరగాలని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. చీరల పంపిణీ కోసం నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని, మండల కేంద్రాల్లో పండుగ వాతావరణంలో చీరల పంపిణీ జరగాలని అన్నారు. ఇందిరా మహిళాశక్తి చీరల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించాలని, ఆర్థికంగా మహిళలను నిలబెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తోన్నట్లు చెప్పారు.

**గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మందికి :** మహిళలకు చీరలు పంపిణీ చేసి వారి వివరాలు సేకరించాలన్న సీఎం రేవంత్?, దీని ద్వారా భవిష్యత్తులో సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల్లో 35 లక్షల మంది మహిళలకు చీరల పంపిణీ చేస్తామని, మొత్తం కోటి మంది మహిళలకు చీరల పంపిణీ తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. మహిళా సంఘాల సమన్వయంతో చీరల పంపిణీ జరగాలని ఆదేశించారు."శిల్పారామంలో 3 ఎకరాల్లో ఇందిరా మహిళా శక్తి బజార్ ఏర్పాటు చేశాం. మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు కేటాయించాం. ఆన్‌లైన్ మార్కెట్ కోసం అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నాం. మహిళల ఉత్పత్తులకు గుర్తింపు తెచ్చే ప్రయత్నం చేస్తున్నాం. కోటి మంది హిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం"- రేవంత్? రెడ్డి, ముఖ్యమంత్రిఆడబిడ్డలకు చీర, సారె పెట్టడం తెలంగాణ సంప్రదాయమని సీఎం రేవంత్? రెడ్డి అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించామన్న సీఎం, అద్దె బస్సులకు వారిని యజమానులను చేశామని అన్నారు. స్కూల్స్ యూనిఫారం కుట్టే బాధ్యతను మహిళా సంఘాలకే అప్పగించామని అన్నారు. రాష్ట్రంలో మహిళా సంఘాలు ఉత్పత్తి



చేస్తున్న వస్తువులను ఆన్‌లైన్ మార్కెటింగ్ కోసం అమెజాన్‌తో సంప్రదింపులు చేస్తున్నట్లు రేవంత్‌రెడ్డి వెల్లడించారు. 'మహిళల ఉన్నతి- తెలంగాణ ప్రగతి' పేరుతో పండగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయాలని అధికారులకు సీఎం తెలిపారు. అర్హులైన మహిళందరికీ చీరలు ఇస్తామని ఎవరూ ఆందోళన చెందవద్దని ముఖ్యమంత్రి తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయంలో గ్లోబల్ హబ్‌గా భారత్

**మొదటిపేజీ తరువాయి –** వ్యవసాయం వైపు మారాలని పిలుపునిచ్చారు. అలాగే రైతులు చేతులెత్తి తమ టవల్‌ను ఊపుడం చూస్తే బిహార్ గాలులు తన కంటే ముందే తమిళనాడులో వీచినట్లుగా ఉందని అన్నారు. తమిళనాడులోని కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ, పీఎం- కిసాన్ 21వ విడత నిధులను విడుదల చేశారు. దీంతో దేశవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో పీఎం కిసాన్ నిధులు జమకానున్నాయి.'వాతావరణ మార్పులు, నేల సారం సమస్యలకు ప్రకృతి వ్యవసాయం, పంటల మార్పిడే పరిష్కారం. అధిక రసాయనాలు, పురుగుమందుల వాడకంతో నేలసారం బాగా దెబ్బతింటోంది. మిల్లెట్స్ సూపర్ ఫుడ్. వాటిని రైతులు సాగు చేయాలి. గత 11 ఏళ్లలో వ్యవసాయ రంగంలో భారీగా మార్పులు జరిగాయి. వ్యవసాయ ఎగుమతులు దాదాపు రెండింతలయ్యాయి. వ్యవసాయాన్ని ఆధునికత దిశగా తీసుకెళ్లేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రైతులకు సహాయం చేయడానికి అన్ని మార్గాలను విస్తృతంగా ప్రారంభించింది. రాబోవు సంవత్సరాల్లో భారత వ్యవసాయ రంగంలో అనేక భారీ మార్పులను చూడనున్నాం. ప్రకృతి వ్యవసాయానికి అంతర్జాతీయ హబ్‌గా మారే దిశలో భారత్ పయనిస్తోంది. మన జీవవైవిధ్యం కొత్త రూపు సంతరించుకుంటోంది. దేశ యువత వ్యవసాయాన్ని ఆధునికమైన, విస్తృతి కలిగిన అవకాశంగా చూస్తున్నారు. దీనివల్ల దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింతగా బలపడుతుంది.' అని ప్రధాని మోదీ అన్నారు.దక్షిణ భారత సహజ వ్యవసాయ సమ్మిట్‌ను అద్భుతంగా నిర్వహించినందుకు తమిళనాడు రైతులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ప్రధాని మోదీ. 'ప్రదర్శనను చూశా. అనేక మంది రైతులతో మాట్లాడే అవకాశం వచ్చింది. మెకానికల్ ఇంజినీరింగ్, పిహెచ్‌డీ పూర్తి చేసి వ్యవసాయం చేస్తున్నవారు, నాసా నుంచి బయటకు వచ్చి వ్యవసాయం చేస్తున్నవార. అందరూ యువతను శిక్షణ ఇస్తున్నారు.ఈ కార్యక్రమానికి రాలేకపోయి ఉంటే నా జీవితంలో చాలా విషయాలు కోల్పోయే ఉంటాను. ఇక్కడికివచ్చి ఎంతో నేర్చుకున్నాను. తమిళనాడు రైతుల ధైర్యానికి, మార్పును స్వీకరించే శక్తికి సెల్యూట్ చేస్తున్నా' అని ప్రధాని మోదీ అన్నారు.అంతకుముందు కోయంబత్తూర్‌లో పర్యటించిన ప్రధాని మోదీ తొలుత రోడ్ షో నిర్వహించారు. అనంతరం దక్షిణ భారతదేశ ప్రకృతి వ్యవసాయ సదస్సును ఆయన ప్రారంభించారు. సదస్సులో స్టాళ్లను పరిశీలించిన మోదీ, రైతులు తయారు చేసిన వివిధ ఉత్పత్తులు, పండించిన పంటలను పరిశీలించారు. స్థానిక రైతులతో



మాట్లాడిన ఆయన ప్రకృతి వ్యవసాయం గురించి ఆరా తీశారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో పీఎం కిసాన్ 21వ ఇన్‌స్టాల్‌మెంట్ నిధులను ప్రధాని విడుదల చేశారు.2019 ఫిబ్రవరి 24న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ప్రారంభమైంది. ఈ పథకం కింద దేశవ్యాప్తంగా కోట్లాది రైతులకు లబ్ధి చేకూరుతోంది. ఇప్పటి వరకు 20 విడతల్లో నిధులు విడుదలయ్యాయి. రూ.3.70 లక్షల కోట్లకు పైగా నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు.

# తెలంగాణ విద్యార్థులకు గుడ్ న్యూస్

**మొదటిపేజీ తరువాయి –** డిజిటల్ పాలన దిశగా తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రాష్ట్రంలోని విద్యార్థుల కోసం వాట్సాప్ ద్వారా 'మీసేవ' సేవలను అందుబాటులోకి తెచ్చింది. ఈ నూతన సేవలను ఐటీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు బుధవారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సేవలు ప్రధానంగా విద్యార్థులకు సహాయపడటమే లక్ష్యంగా పనిచేస్తాయని ఆయన తెలిపారు.ఈ సౌకర్యం ద్వారా విద్యార్థులు తమకు అవసరమైన అకడమిక్ డాక్యుమెంట్లను సులభంగా పొందవచ్చు. ఇందుకోసం ప్రభుత్వం 8096958096 అనే ప్రత్యేక వాట్సాప్ నంబర్‌ను కేటాయించింది. ఈ నంబర్‌ను ఉపయోగించి విద్యార్థులు ఎస్ఎస్‌సీ, ఇంటర్, పీజీ, ఇతర పోటీ పరీక్షల హాల్ టికెట్లను నేరుగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సేవలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయి.తెలంగాణ ప్రభుత్వం, మీసేవ, టెక్నాలజీ భాగస్వామి మెటా సంయుక్తంగా ఈ ప్రాజెక్టును చేపట్టాయి. దీని ద్వారా 38 ప్రభుత్వ శాఖలకు చెందిన 580కి పైగా సేవలు విద్యార్థులకు వాట్సాప్‌లోనే లభించనున్నాయి. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసే లక్ష్యంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.భవిష్యత్తులో ఈ సేవలను మరింత విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తోంది. త్వరలోనే తెలుగు, ఉర్దూ భాషల్లో కూడా ఈ ప్లాట్‌ఫామ్‌ను అందుబాటులోకి తీసుకురానున్నారు. దీంతోపాటు వాయిస్ కమాండ్ ఫీచర్‌ను కూడా అభివృద్ధి చేస్తున్నారు. రాబోయే నెలల్లో మరిన్ని ప్రభుత్వ శాఖలను ఈ సేవలకు అనుసంధానించనున్నారు.

## మహేశ్వరం లో ఇందిరా గాంధీ జయంతి



**మహేశ్వరం, తెలంగాణ సేన న్యూస్:** మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ కి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన లిమహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ యాదయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం సర్వస్వం ధారపోసిన మహనీయురాలు రాజభరణాల రద్దు, బ్యాంకుల జాతీయాకరణ వంటి విప్లవాత్మక నిర్ణయాలతో దేశ ప్రగతికి, పేదల అభ్యున్నతికి ఎంతగానో కృషి చేసిన భారత దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ గారు అని కొనియాడారు..ఈ సందర్భంగా మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మరియు స్వీట్స్ పంపిణీ చేశారు....ఈ కార్యక్రమంలో వీరితో పాటు గా పాల్గొన్న మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిశ్వర్ ముదిరాజ్ , ఎడమ మోహన్ రెడ్డి,మంత్రి బాల్రాజ్,ఆవుల యాదయ్య, లాజర్, కుమార్ యాదవ్, మండల్ యూత్ కాంగ్రెస్ రాజు ,ఏ. శ్రీశైలం సేవియా,తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వాసవి మాతను దర్శించుకున్న గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి



**తెలంగాణ సేన :** గజ్వేల్ రామాలయంలోని శ్రీ సీతారామ ఉమామహేశ్వర ఆలయంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఈ సందర్భంగా నాచారం దేవస్థానం డైరెక్టర్ జగ్గయ్యగారి శేఖర్ మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా సహస్ర దీపాలంకరణతో పాటు 18,116 దీపాలతో కార్తీక దీపోత్సవం కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తో పాటు ప్రముఖులు పాల్గొన్నందుకు సంతోషంగా ఉందని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పురోహితులు శంకర్ పంతులు, సిద్ది బిక్షపతి, నంగునూరి సత్యనారాయణ, కొమరవెల్లి సుధాకర్, కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీ పట్టస ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాడిపల్లి శ్రీనివాస్,ఉడెం శ్రీనివాస్ రెడ్డి, సిద్దేశ్వర్, ఆర్యవైశ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

## ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** పట్టణం లోని విజ్ డమ్ పాఠశాలలో "స్వయంకృషి సోషల్ వర్క్ ఆర్గనైజషన్","ప్రతిభ స్వచ్ఛంధ సేవా సంస్థ" ల ఆధ్వర్యంలో "ప్రపంచ బాలల వేధింపుల నివారణ దినోత్సవం, 19,నవంబర్" సందర్భంగా బాలబాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల డైరెక్టర్/ప్రిన్సిపాల్ సయ్యద్ జావిద్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమం లో రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న స్వయంకృషి సంస్థ నిర్వాహకులు "బెజ్జంకి ప్రభాకర్" బాలలను ఉద్దేశించి మాట్లాడుచు బాలల వేధింపులు లేని నూతన సమాజాన్ని నిర్మించడానికి సమాజం లోని ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా కృషి చేయాలని పిలుపు నిచ్చారు. సమాజంలో బాలల, ముఖ్యంగా బాలికల పైన నిత్యం వేధింపులు జరగడం శోచనీయమని ఆవేదన వ్యక్తం చేశారు. బాలల పైన లైంగికంగా, శారీరకంగా వేధింపులు, రకరకాలుగా జరిగే హింస లను వ్యతిరేకించాలని కోరినారు. బాలబాలికలు దయిర్యంగా సమస్యలను ఎదిరించాలని, ప్రతిఘటించాలని తెలిపారు. బాలల పైన వేధింపులు, హింసలు జరిగినప్పుడు వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ -1098 మరియు పోలీస్ -100 టోల్ ఫ్రీ నంబర్స్ కి ఉచిత కాల్ ద్వారా సమాచారం అందించి రక్షణ పొందాలని తెలియజేశారు. ఇంగ్లీష్ ఉపాధ్యాయులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుచు ప్రస్తుతం సమాజం లో బాలల పైన జరుగుతున్న వేధింపులు, రకరకాల హింసల గురించి వివరించినారు. ఇంకా ఈ కార్యక్రమం లో కన్స్యూమర్ ఫోరమ్ జిల్లా అధ్యక్షులు, ప్రతిభ సంస్థ నిర్వాహకులు గిరగాని సుదర్శన్ గౌడ్, ప్రతిభ సంస్థ ఉపాధ్యక్షులు బోయిని వెంకటస్వామి, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, అకాడమిక్ చీఫ్ అడ్వైసర్ నాజియా ఇక్బాల్,ఉపాధ్యాయులు హారిక, సుకన్య, అరుణ, ఎన్ సిసి ఇంచార్జి ప్రశాంత్ మరియు బాలబాలికలు పాల్గొన్నారు.

## రైతులకు శాపంగా మారిన పత్తి కొనుగోళ్లపై కొర్రీలు ఎత్తివేయాలి..?

ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్ రెడ్డి..



**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :-** కేంద్ర ప్రభుత్వ సంస్థ సిసిఐ పత్తి పంట కొనుగోళ్లపై పెట్టిన రక రకాల కొర్రీలు రైతులకు శాపంగా మారాయని వాటిని వెంటనే ఎత్తివేసి రైతాంగాన్నీ ఆదుకోవాలని ఆత్మ కమిటీ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి డిమాండ్ చేశారు, మహబూబాబాద్ జిల్లా కురవి గ్రామ కమిటి సమావేశం లో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. అకాల వర్షాల,తుఫానులతో పత్తి దిగుబడి తక్కువై రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో తేమ నిబంధ ఎత్తివేయకపోగా సిసిఐ, తేమ 8 శాతం నుండి, 12 శాతం ఉంటేనే కొంటామని, 12 క్వింటాల నుండి 7 క్వింటాళ్లకు తగ్గించి కొనుగోలు చేయడం, కపాస్ కిసాన్ యాప్ లో నమోదు చేసుకుంటేనే కొంటాము అని రకరకాల నిబంధనలు రైతుల పాలిట శాపంగా మారాయని, వెంటనే కేంద్ర ప్రభుత్వం స్పందించి రైతులు ఆందోళన చెందుతున్న కొర్రీలు ఎత్తి వేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు,రేపు కురవి కి విచ్చేయుచున్న సిపిఐ వందేళ్ల ఉత్సవాల ప్రచార బస్ జాతరకు కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు కోరారు,ఈ సమావేశంలో సిపిఐ టౌన్ కార్యదర్శి తురక రమేష్, బుడమ వెంకన్న,నిలుగొండ నాగేశ్వర్ రావు,టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ లో భూములపై పూర్తి హక్కుదారులు ఆదివాసీలే

తుడుం దెబ్బ నాయకులు హెచ్చరిక

**కొత్తగూడ తెలంగాణ సేన :** భారత రాజ్యాంగం గుర్తించిన 5 వ షెడ్యూల్ భూభాగం లో పూర్తి హక్కు దారులు ఆదివాసీలే అని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" జిల్లా అధ్యక్షులు సువర్ణ పాక వెంకట రత్నం అన్నారు...తుడుం దెబ్బ మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షులు పాల్గొని మాట్లాడుతూ జల్ జంగిల్ జమన్,మావ నాటే -మావ రాజ్,ఆదివాసీ ప్రజల స్వేచ్ఛ స్వాతంతం కోసం ఎందరో ఆదివాసీలు పోరాటం చేసి అమరులు అయ్యారు. ఈ దేశానికి స్వాత్రంత%శీ% వచ్చి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చాక ఆదివాసీలకు ప్రత్యేక హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగం 5,6 షెడ్యూళ్లను ఏర్పాటు చేసి ఆదివాసీల జీవన విధానానికి వారి భూబాగానికి ఎటువంటి ఇబ్బందులు కలగకూడదు అని షెడ్యూళ్లు ఏర్పాటు చేసినప్పటికి గిరిజనేతరులు విచ్చల విడిగా వలసలు వచ్చి ఏజెన్సీ ప్రాంత%శీ%లో ఉన్న ఆదివాసీలను వారి సాంస్కృతి సాంప్రదాయాలను వారి భూములను విచ్చినం చేస్తుంటే భారత ప్రభుత్వం ఆదివాసీ భూ బాగానికి రక్షణ గ మరిన్ని ఏజెన్సీ చట్టాలు



1/59,1/70,%ూ=% (భూ బాధలయి%శీ%పు నిషేధ చట్టం) పేసా-1996 చట్టం లు ఏర్పాటు చేసినప్పటికి ఏజెన్సీ చట్టాలు అమలులో ఉన్నపటికీ గిరిజనేతరులు రాజకీయ పార్టీల ముసుగులో ఏజెన్సీ చట్టాలను బేకరు చేసి స్థానిక గూడెం దొర పటేల్ ఆదివాసీ ప్రజలకు సమాచారం లేకుండా ఏజెన్సీ లో ఉన్న భూములను ఇష్టను రితిగా భూ విక్రయలు జరగడం భూమీ రేట్లు ఆకాశాన్ని అంటెల జరుగతున్న క్రమాన్ని ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" తీవ్రంగా వ్యతిరేకిస్తుంది అని అన్నారు. కొత్తగూడ & గంగారాం మండలాల ఏజెన్సీ ప్రాంతలపై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్లనే గిరిజనేతరుల ఆగడాలకు అడ్డు లేకుండా పోతుందని ఇకనైనా అధికారులు మేల్కొని ఏజెన్సీ భూ అక్రమాలకు పాల్పడుతున్న వారిని గుర్తించి క్రిమినల్ కేసులు నమోదు చేయాలనీ డిమాండ్ చేశారు. ఉమ్మడి కొత్తగూడ మండల ఏజెన్సీ ప్రాంత ఆదివాసీ లు అప్రమత్తం గ ఉండాలని తమ పూర్వికుల పోరాటం ఫలితం గానే భారత రాజ్యాంగం ఆదివాసీల కోసం ప్రత్యేకమైన చట్టాలు హక్కులు ఇవ్వడం జరిగిందని వాటిని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క ఆదివాసీ పై ఉందని అప్రమత్తంగ లేకుంటే భవిష్యత్ లో ఇబ్బందులు ఎదురు అవుతాయాని హెచ్చరించ్చారు. ITDA PO ఏజెన్సీ ప్రాంతం పై దృష్టి పెట్టాలని ఆదివాసీ గూడ లలో ఉండే పేసా చట్టం గ్రామ కమిటీలు ఆదివాసీ ప్రజలకు అవగాహనా కల్పించాలని కోరారు. కార్యక్రమం లో ఆదివాసీ హక్కుల పోరాట సమితి "తుడుం దెబ్బ" మండల అధ్యక్షులు పూనేం సందీప్ కుమార్, మల్లెల సారయ్య, తుడుం దెబ్బ నాయకులు ఇర్ప రవి,తుర్స కృష్ణ, అలెం లింగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ ఇందిరా గాంధీ చిరస్మరణీయురాలు

– టీ పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి

**భారత మాజీ ప్రధాని స్వర్గీయ** ఇందిరాగాంధీ చిరస్మరణీయురాలు అని టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు, ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా బుధవారం గజ్వేల్ ఇందిరా పార్క్ చౌరస్తా వద్ద టి పీసీసీ కార్యదర్శి నాయిని యాదగిరి,ఆత్మ కమిటీ చైర్మన్ మల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం వారు మాట్లాడుతూ ఉక్కు మహిళ భారత తొలి మహిళా ప్రధాని స్వర్గీయ ఇందిరాగాంధీ గరీభి హటావో అనే నినాదంతో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందించి, ప్రజా రంజక పరిపాలన అందించిన స్వర్ణయ ఇందిరాగాంధీ అడుగుజాడల్లో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ ప్రజా పాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం 200 యూనిట్లకు లోపు ఉచిత కరెంటు, 500 రూపాయలకు సిలిండర్,రేషన్ షాప్ లో సన్న బియ్యం, ఇస్తూ రైతులకు సన్న వడ్లకు బోనస్ అందజేస్తూ ప్రజా సంక్షేమ పాలన అందిస్తున్న రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగు తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో అడ్వకేట్ గోపాల్ రావు, ఆత్మ కమిటీ డైరెక్టర్లు భవాని తిరుపతి, సయ్యద్ బాబా, మామిడి కృష్ణ, శాంతం స్వామి, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కృపానందం, మాజీ కోఆప్షన్ నెంబర్ గంగిశెట్టి రాజు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బాలింగారి రాజు గౌడ్ , మాజీ ఎంపిటిసి పంజాల రాజు గౌడ్, గజ్వేల్ టౌన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మిదే నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టిల్లు రెడ్డి, వేణుగోపాల్, నాయిని శ్రీనివాస్, ప్రభాకర్ గౌడ్, కొండ రవి , మామిడి మహేష్, మైనార్టీ నాయకులు జమీర్, గిరిమల్లె రాజు ,మాజీ వార్డ్ మెంబర్ రమేష్ గౌడ్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



# కొత్తగూడ లో ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు

**కొత్తగూడ తెలంగాణ సేన :** మండల కేంద్రం లో భారతదేశపు తొలి మహిళా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా.. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆ మహనీయురాలికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య.. మాట్లాడుతూ.. మన భారతదేశానికి తొలి మహిళా ప్రధానమంత్రిగా పరిపాలన చేసి ఆదర్శంగా నిలిచారు మహిళలు అన్ని రంగంలో రాణించాలని మహిళలకు ప్రత్యేక ప్రణాళిక కల్పించి ముందడుగు వేశారు అట్టడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రభుత్వపరంగా పలు సంక్షేమ పథకాలను సేకరించి అమలులోకి



తెచ్చి అందించిన ఘనత వారికే చెందుతుంది. బ్యాంకులను జాతీయం చేసింది, నిరుపేదలకు భూమి పంపిణీ చేసింది, కూడు గూడు కల్పించారు. అంతర్జాతీయ రహదారులను నిర్మించారు. పెట్టుబడుల దారులకు వ్యతిరేకంగా మన భారత దేశ ఆర్థిక పరిస్థితులను మెరుగుపరిచింది అందుకే వారికి ఐరన్ లేడీ ఉక్కు మహిళా పేరుగాంచింది . నేడు వారు చూపిన మార్గదర్శకం తోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వాటిని ఆదర్శంగా తీసుకొని పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిరుపేదలకు అందిస్తున్న ఘనత మన రేవంత్ సర్కార్ కు చెందుతుంది. ఉచిత విద్య వైద్యం తోపాటు గ్రామ గ్రామాన ఇందిరమ్మ ఇళ్లు అందిస్తున్న ఘనత మన ప్రజా ప్రభుత్వం ప్రతి గడపగడప నా ప్రతి నిరుపేద బడుగు బలహీన అణగారిన వర్గాల హృదయాల్లో వారు ఆశాజ్యోతి గా వెలుగుతూనే ఉంటారు. ఆ మహనీయురాలు స్ఫూర్తితోనే మనకు పరిపాలన కొనసాగుతుంది వారి జయంతి సందర్భంగా కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ తద్వారా ఘన నివాళులర్పిస్తూ.. జోహార్ ఇందిరమ్మ ..! జోహార్ జోహార్ !! అంటూ నినాదాలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో బారి కేక్ కట్ చేసి కార్యకర్తలకు మహిళలకు పారిశు ద్ధ కార్మికులకు తినిపించారు వారి ఆశయాలను సాధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా, మండల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ వివిధ విభాగాల కోఆర్డినేటర్లు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# లొంగిపొమ్మని చెబుతూ వచ్చేవారిని చంపేయడం ఏ రాజనీతి హిడ్మా ఎన్కౌంటర్ బూటకం

బి జె పి పాలిత రాష్ట్రాల్లో లొంగిపోనందుకే హిడ్మా ను చంపినట్టు అనుమానాలు

ఎన్కౌంటర్ పై విచారణ జరపాలి

అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ డిమాండ్

**ఆందోల్,తెలంగాణ సేన న్యూస్ :** మావోయిస్టు పార్టీ నేత హిడ్మ ను సజీవంగా పట్టుకుని ఎన్కౌంటర్ లో కాల్చిచంపారని అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ఆరోపించారు. గత కొంత కాలంగా తీవ్రమైన నిర్భంధం, ఎన్కౌంటర్లు, పోలీస్ బలగాల ఒత్తిడివళ్ళ ఇతర ప్రాంతంలో తాళదాచుకున్న వారిని క్రూరంగా చంపారని అర్థం అవుతుందని ఆరోపించారు. అమిత్ షా తో పాటు పోలీస్ బలగాల ఒత్తిడి వల్ల కొందరు చ త్రే ఘడ్ మరియు మహారాష్ట్ర ముఖ్యమంత్రుల ముందు లొంగిపోయారు. ఇంకొందరు



తెలంగాణాలో లొంగిపోయారు. మిగిలిన వాళ్ళు వేరే రాష్ట్రల్లో లొంగిపోవడానికి ప్రయత్నం చేస్తుంటే ఆ సమాచారం తెలుసుకుని సజీవంగా దొరికిన హిడ్మా ను ఎన్కౌంటర్ లో చంపారని తీవ్రమైన ఆరోపణలు చేశారు. సజీవంగా దొరుకుతున్న వారిని ఎన్కౌంటర్ లలో చంపుతుంటే మీ విధానాన్ని నిరంకుశ విధానం అనకుండా ఉండలేము అని ఆయన కేంద్ర హోమ్ మంత్రి అమిత్ షా ను కేంద్రాన్ని నీలదీశారు. మావోయిస్టు లను సామాజిక, ఆర్థిక సమస్య గా గుర్తించకుండా హింసాత్మక సమస్యగానే భావిస్తే అది అనాలోచితమే అవుతుంది అని ఆయన అన్నారు. వ్యక్తుల నిర్మూలనతోనే దేశంలో శాంతి స్థాపనజరుగుతుంది అని భావిస్తే అది మీ మూర?త్వం అవుతుంది పార్టీ కార్యదర్శి బసవరాజు అనంతరం జరిగిన ఎన్కౌంటర్ లు, నిన్న జరిగిన హిడ్మా, ఈరోజు జరిగిన ఎన్కౌంటర్ లు అనేక అనుమానాలకు తావిస్తున్నాయి. మావోయిస్టులను నిర్మూలించి శాంతిని స్థాపిస్తాం అని చెబుతున్న మీ మాటల్లో నిజాయితీ లేదని అనిపిస్తోంది. మీ తీరు మరో అంతర్గత పోరాటానికి దారితీస్తుంది అని లోకజ్ఞానం వున్న ప్రతి ఒక్కరికి అర్థం అవుతుంది. నిజంగానే దేశంలో శాంతిని స్థాపించాలంటే మిగిలిన వారితోనైనా చర్చించండి . దానికి సానుకూల వాతావరణం కల్పించండి. మీ సాయుధబలగాలకు దొరికిన వారిని చంపకండి, లొంగిపోయేవారికి రక్షణ కల్పించండి అని ఆయన అమిత్ షా ను కోరారు.

# "నషా ముక్త యువ వికసిత భారత్ 2కె రన్"

**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** ప్రఖండ విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దల్ ఆధ్వర్యంలో 2%ని% రన్లి - మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం - శివరాములు, బజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్.. నర్సంపేట, బుధవారం : విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దల్ నర్సంపేట ఆధ్వర్యంలో 'నషా ముక్త యువ వికసిత భారత్ అభియాన్' 2%ఖ% రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో విద్యార్థినీ విద్యార్థులు, యువకులు, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు. పాకాల రోడ్ సెంటర్ నుండి బస్టాండ్ వరకు జాతీయ జెండాలను, మత్తు నిర్మూలన అవగాహన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ధూమపానం, మధ్యపానం, డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల నిర్మూలన చేద్దామంటూ సమాజంలో చైతన్యం తీసుకువచ్చే విధంగా నినాదాలు చేసారు అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా తమని, తమ కుటుంబాలని, మిత్రులను, బంధువులను, సమాజాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేసారు. బజరంగ్ దల్ రాష్ట్ర కన్వీనర్ శివరాములు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ మన దేశ అస్థిత్వానికి, అభివృద్ధికి యువతే మూలమని, వారే భవిష్యత్తులో దేశాన్ని సమాజాన్ని నడిపించేవారిని, మన దేశాన్ని అణిచివేయాలని విదేశీ సంస్థలు కుట్రపూరితంగా అనేక రూపాల్లో మత్తు పదార్థాలను విచ్చలవిడిగా విక్రయిస్తూ యువతను మత్తు పదార్థాలకు బానిసలుగా మారుస్తున్నాయని తద్వారా వారి జీవితాన్ని, దేశ భవిష్యత్తును నాశనం చేయాలని ప్రయత్నిస్తున్నాయని అన్నారు. ఈ కుట్రలను సమర్థవంతంగా ఎదుర్కొని నషాముక్త భారత్ ని సాధిద్దామని అన్నారు. అందులో భాగంగా నేడు నషాముక్త యువ వికసిత భారత్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా సహ కార్యదర్శి మల్యాల రవి మాట్లాడుతూ ప్రతీ కళాశాలలు, విద్యాలయాల్లో నషాముక్త భారత్ కార్యక్రమాలు చేపట్టి యువతలో డ్రగ్స్, మత్తుపదార్థాల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వం మరియు పోలీస్ యంత్రాంగం మత్తుపదార్థాల నిషేధం, అక్రమ విక్రయాలపై తీవ్ర చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట అధ్యక్షుడు చోల్లేటి జగదీశ్వర్ , సహ కార్యదర్శి నరేందర్, కోశాధికారి సుదర్శన్, గో రక్ష ప్రముఖ్ నాగార్జున, బజరంగ్ దళ్ కన్వినర్ చరణ్, శోభన్, చందు తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ డిగ్రీ కళాశాల బైంసాలో పోగుల రామకృష్ణకు ఘన సన్మానం

విజయం సాధించిన విద్యార్థిని పలుకరించిన అధ్యాపకులు, విద్యార్థులు



**బైంసా, నవంబర్ 19:తెలంగాణ సేన న్యూస్ :** భైంసా: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం పోగుల రామకృష్ణకు కళాశాల తరఫున ఘన సన్మానం నిర్వహించారు. ప్రిన్సిపాల్ కర్రోళ్ల బుచ్చయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. సంకల్పబలం, కృషితో రామకృష్ణ సాధించిన విజయాన్ని అభినందిస్తూ కళాశాల ప్రతినిధులు మాట్లాడుతూ, "గ్రామీణ నేపథ్యంతో పెద్ద లక్ష్యాలను చేరుకోవాలన్న తపన రామకృష్ణను ఈ స్థాయికి తీసుకువచ్చింది. ఆయన విజయాలు యువతకు ఆదర్శం" అని ప్రశంసించారు. కళాశాల ప్రాంగణంలో ఉత్సాహభరితంగా జరిగిన ఈ వేడుకలో ప్రేరణాత్మక వాతావరణం నెలకొంది. కార్యక్రమంలో అధ్యాపకులైన కే. రఘునాథ్, డా. పవన్ కుమార్ పాండే, డా. గంగాధర్, సూర్యసాగర్, డా. కిషన్, డా. ఓం ప్రకాష్, డా. కల్పన, డా. మహేద, రామ్మోహన్, రాజయ్య, అర్షియ తదితరులు పాల్గొన్నారు. రామకృష్ణ విజయాన్ని మరింత విస్తృతంగా అభినందిస్తూ, విద్యార్థులకు శ్రమ, పట్టుదలతో పైస్థాయికి చేరుకోవచ్చనే సందేశాన్ని ఈ కార్యక్రమం ఇచ్చింది.

# మరిపెడ లో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు..

## కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్..

**డోర్నకల్ తెలంగాణ సేన ప్రతినిధి :-** బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి ఇందిరా గాంధీ దేశంలో గరీబీ హటావో అని దేశంలో బీద ప్రజలు ఉండొద్దని చూసిన తొలి మహిళా ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఆర్ అండ్ బి అతిథి గృహంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు షేక్. తాజుద్దీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి,యువ నాయకుడు నూకల అభినవ్ రెడ్డి ముఖ్య అతిధులుగా హాజరై ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక పీహెచ్ సి లో రోగులకు పండ్లు,బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశానికి మొట్టమొదటి ప్రధానమంత్రిగా ఎన్నికై దేశానికి ఎనలేనని సేవలు చేసి, దేశవ్యాప్తంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల




స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించి, భూమి లేని నిరుపేదలకు భూములు పంచి నిరుపేదల గుండెల్లో చిరస్థాయిగా ఇందిరా గాంధీ నిలిచిపోయిందని ఆమె సేవలను కొనియాడారు. ప్రజల సౌకర్యార్థం బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పానుగోతు రామ్ లాల్,మాజీ ఎంపిటిసి గంధసిరి అంబరీష, కేసముద్రం మార్కెట్ వైస్ చైర్మన్ పెద్ద బోయిన ఐలమల్లు, గుగులోతు రవి నాయక్, గుండాగాని వెంకన్న ,వీసారపు శ్రీపాల్ రెడ్డి, షేక్ అఫ్జల్, మెంచు అశోక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు భాషిపంగు రవికాంత్, జాటోతు సురేష్ నాయక్, దేవరశెట్టి లక్ష్మీనారాయణ, గండి రమేష్, బంక ప్రమోద్ ,షేక్ అక్బర్, షేక్ హబీబుద్దీన్, సయ్యద్ సర్వర్, షేక్ యాకుబ్ పాషా ,అచ్చు, శ్రీనివాస్, గంధసిరి బిక్షపతి ,అల్వాల ఉప్పలయ్య మరియు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసుదేవ్ కో ఆపరేటివ్ సొసైటీ ఆధ్వర్యములో “72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు

**కుత్బుల్లాపూర్, నవంబర్ 19, (తెలంగాణ సేన) :** కుత్బుల్లాపూర్ జీడిమెట్ల లో “వాసుదేవ్ కోఆపరేటివ్ థ్రిఫ్ట్ ఎండ్ క్రెడిట్ సొసైటీ” ఆధ్వర్యములో 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు బుధవారం వైభవంగా తెలంగాణ రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్, మేడ్చెల్-మల్కాజిగిరి జిల్లా సహకార అధికారులు కలసి సంయుక్తముగా నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కేవీఎన్అన్నపూర్ణ, మేనేజింగ్ డైరెక్టర్- తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ ఆర్. సురేఖ రాణి, జాయింట్ రిజిస్ట్రార్, ఫ్యాకటీ- తెలంగాణ సహకార యూనియన్ వెంకటరెడ్డి, డి సి ఓ మేడ్చెల్-మల్కాజిగిరి జిల్లా ఆర్ఎంవి ఆనంద్ రావు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కావూరి రామారావ్, చైర్మన్-వాసుదేవ్ కోఆపరేటివ్ సొసైటీ, వై నాగేశ్వరరావు, మేనేజింగ్ డైరెక్టర్ వాసుదేవ్ సొసైటీ హాజరయ్యారు. ఈ సందర్భంగా కావూరి రామా రావు మాట్లాడుతూ... 72వ సహకార వారోత్సవాలకు విచ్చేసిన ప్రముఖులకు, కో-ఆపరేటివ్ బ్యాంకు స్టాల్ కు, డిస్టిక్ కో-ఆపరేటివ్






బ్యాంకు సిబ్బందికి, వివిధ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటి సిబ్బందికి, థ్రిఫ్ట్ సొసైటి సిబ్బందికి స్వాగతం పలుకుతూ... ఈ కార్యక్రమాన్ని నిర్వహించే అవకాశము ఇచ్చినటువంటి తెలంగాణా రాష్ట్ర సహకార మూనియన్ వారికి, మేడ్చల్ జిల్లా సహకార ఆఫీస్ వారికి ధన్యవాదాలు తెలియజేశారు. తమ వాసు దేవ్ కో-ఆపరేటివ్ సొసైటి మేడల్ జిల్లాలో జిడిమెట్ల, ఉప్పల్, రాంపల్లి లో మూడు బ్రాంచీలతో ప్రజలకు ఆర్థిక సేవలను అందిస్తుందని చెప్పారు. చిన్న వ్యాపారులు, రుణాల కోసం అలాగే పొదుపు లేక జమ చేసుకునే వారికి ఆకర్షనీయమైన వడ్డీని అందిస్తున్నాయని, కావున తమ బ్రాంచీలను సందర్శించి సేవలను వినియోగించు కోవాలని తెలిపారు.

# ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు...

**వేములవాడ,నవంబర్ 19 (తెలంగాణ సేన) :** వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఉక్కు మహిళ స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతి వేడుకలు వేములవాడ పట్టణం మహంకాళి గుడి దగ్గర ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత నారీ శక్తిని చాటి చెప్పిన గొప్ప నాయకత్వం విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని నడిపిన ధీరత్వం ఇందిరా గాంధీ అని వారన్నారు. సంక్షోభాలను సవాళ్లగా స్వీకరించి గెలిచిన సంకల్పం దేశ ప్రగతి పేదల అభ్యున్నతి చెరగని సంతకం భారత తొలి మహిళా ప్రధాని భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ జయంతి వేడుకలు జరుపుకోవడం చాలా సంతోషదాయకం ని వారన్నారు... పేదరిక నిర్మూలన చేసి పేదవారు ఉండదని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి గూడు, గూడు ఉండాలని చేసినటువంటి గొప్ప వ్యక్తులు ఇందిరా గాంధీ వారన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి ధనికులే బ్యాంకులో దాచుకోవడం కాకుండా ప్రతి ఒక్కరూ బ్యాంకులో దాచుకునే విధంగా చేసినటువంటి గొప్ప వ్యక్తురాలు ఇందిరాగాంధీని వారన్నారు. ఆనాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్నప్పుడు అప్పుడు ఇందిరమ్మ ఇండ్లే ఈనాడు రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈనాడు ఇందిర మైండ్లే ప్రతి ఒక్క పేదల కళ్ళల్లో ఆనందం చూడాలని ఉద్దేశంతో ప్రతి



ఒక్కరికి ఇండ్లు ఇస్తున్నటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీదని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ పేదల సంక్షేమాన్ని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఇందిరమ్మ రాజ్యమని వారు అన్నారు. రాజీవ్ గాంధీ ఇందిరా గాంధీ సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండి ప్రజల కోసం పరితపించ కుటుంబ గాంధీ కుటుంబమని వారు గుర్తు చేశారు. కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలి కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని వారన్నారు కాబట్టి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు బింగి మహేష్, కూరగాయల కొమరయ్య, చిలుక రమేష్, పులి రాంబాబు, ఇప్పపుల అజయ్, తోట రాజు, ముప్పిడి శ్రీధర్, ముంజ ఉమేందర్, వస్తాది కృష్ణ, సాబీర్, కోయల్ కార్ మస్తాన్, కోలకాని రాజు, నాగుల రాము, నాగుల విష్ణు, అబ్దుల్ రజాక్, సాయిని అంజయ్య, కట్కూరి శ్రీనివాస్, అంబాటి చందు, న్యాత నవీన్, బో%శీ%దిల మహేష్, ఇర్ఫాన్, షహీద్, మరిపెల్లి రాజు, వలి, మైలారం రాము, రమేష్, పోకల అశోక్, తదితరులు ఉన్నారు.

# రైల్వే లైన్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి...

## వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

## హాజరైన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19 (తెలంగాణ సేన) :** కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ ఆదేశించారు. కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ పనులు, భూ సేకరణ, రైల్వే లైన్ పనులు, ఇతర అంశాలపై క్యాబినెట్ సెక్రటరీ (కోఆర్డినేషన్) సెంట్రల్ సెక్రటేరియట్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి బుధవారం హాజరయ్యారు. కొత్తపల్లి మనోహరాబాద్ రైల్వే లైన్ జిల్లాలో 40 కిలోమీటర్ల మేర ఉందని వివరించారు. కొత్తపల్లి - మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణంలో భాగంగా భూసేకరణ, అటవీ శాఖ అనుమతి ఇతర పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. డియో కాన్ఫరెన్సలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ఇండస్ట్రీస్ జీఎం హనుమంతు, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన చల్మెడ



**నవంబర్ 19 (తెలంగాణ సేన) :** భీమారం మండలం గోవిందారం గ్రామంలో ఇటీవల అనారోగ్యం తో మృతి చెందిన కుంట శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులను, వనపర్తి నర్సవ్వ మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను, గాజ రాములు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట మండల అధ్యక్షుడు క్యాతం సత్తిరెడ్డి, సీనియర్ నాయకులు నెల్లుట్ల ప్రభాకర్, అజిత్ రావు, లోలపు రాజిరెడ్డి, రాజేశ్వర్ రెడ్డి, రవీందర్ రావు, ఆది రెడ్డి,రాజోజీ చారి, దిలీప్ రావు, గంగాధర్, రాజేందర్,గంగమల్లయ్య, సురేష్, తిరుమల్, రాజకుమార్, రాజు, కృష్ణ, జలపతి రెడ్డి, ప్రభాకర్, రమేష్ తదితరులు ఉన్నారు.

# మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం

**చర్లపల్లి,నవంబర్ 19,(తెలంగాణ సేన) :** చర్లపల్లి డివిజన్ కి చెందిన ఇంద్రాల రాజు ( 36) అనారోగ్యంతో సోమవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నేమూరి మహేష్ గౌడ్ వెంటనే



వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి రూ. 10వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. చిన్న వయసులోనే రాజు చనిపోవడం బాధాకరం నేమూరి మహేష్ గౌడ్ అన్నారు. మృతునికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె ఉన్నారు. అంత్యక్రియలకు సహాయం అందించడం పట్ల కుటుంబ సభ్యులు నేమూరి మహేష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# పండుగ వాతావరణంలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలి...





## అర్హులైన మహిళలకు అందజేయాలి.

## ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి

## వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19 (తెలంగాణ సేన) :** రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పండుగలా నిర్వహించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇందిరా మహిళా శక్తి పంపిణీపై బుధవారం హైదరాబాదు లోని డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్. సీతక్క, వాకిటి శ్రీహరి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, చేనేత జౌళి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, సెర్ప్ సీఈవో దివ్య దేవరాజన్లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ, భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 108 వ జయంతి సందర్భంగా రాష్ట్రం లోని దాదాపు కోటి మంది మహిళలకు ఇందిరా మహిళా శక్తి పంపిణీ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం పేరిట చీరలను పంపిణీ చేయాలన్నారు. మహిళా సంఘాల సభ్యులకు, అలాగే 18 ఏళ్లు నిండిన ఆడపడుచులందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షల చీరలు, పట్టణాల్లో 35 లక్షల చీరల చొప్పున మొత్తం దాదాపు కోటి చీరలను పంపిణీ చేస్తామని చెప్పారు. దీనికి తగ్గట్టు అధికారులు తగు కార్యాచరణ రూపొందించుకోవాలని తెలిపారు. మహిళా సమాఖ్య సభ్యులకు ఈ చీరల వల్ల ఆత్మగౌరవం పెరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించి, చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. అధికారులను, ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని తెలిపారు. మహిళల అభ్యున్నతి ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం దృఢ సంకల్పంతో పనిచేస్తుందని సీఎం తెలిపారు. మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇచ్చి వారిని ప్రోత్సహిస్తుందని వివరించారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, అమ్మ ఆదర్శ పాఠశాలల పనులు, సోలార్ ప్లాంట్ల నిర్వహణతో పాటు అనేక రంగాలలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడమే కాకుండా, వారిని బస్సులకు యజమానులు చేయడానికి అద్దె బస్సులను కేటాయిస్తున్నామని చెప్పారు. 2034 సంవత్సరం నాటికి, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి తెలిపారు.

**చీరల పంపిణీకి ప్రణాళిక**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో ఇందిరా మహిళా చీరల పంపిణీకి పకడ్బందీ ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. నియోజకవర్గానికి, మండలానికి, గ్రామానికి ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రం నుంచి అన్ని మండలాలకు చీరలు తరలించాలని సూచించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా వివరాలు సేకరించి, అర్హులైన మహిళలకు చీరలు ఇవ్వాలని తెలిపారు.

**వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీఓ శేషాద్రి, అడిషనల్ డీఆర్డీఓ శ్రీనివాస్, చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు,**

డీపీఓ శర్ఫుద్దిన్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, వేములవాడ మున్సిపల్ మేనేజర్ సంపత్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు భాగ్య, మెప్మా ఏవో మీర్జా ఫసహత్ అలీ బేగ్, తదితరులు పాల్గొన్నారు.

# చింత వెంకన్న ను పరామర్శించిన..కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వంటికొమ్ము యుగేందర్ రెడ్డి.

## స్నేహ యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నూకల అభినవ్ రెడ్డి..



**డోర్నకల్ ,తెలంగాణ సేన ప్రతినిధి :-** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ప్రజాశక్తి రిపోర్టర్ చింత వెంకన్న,కు గాలి బ్లాడర్ స్టోన్స్ సర్జరీ చికిత్స జరిగింది అని తెలుసుకొని అనంతరం మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మూడో వార్డు సీతారాంపురం కాలనీలోని తన ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల రిపోర్టర్ చింత వెంకన్న, ను పరామర్శించిన, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, స్నేహా యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నూకల అభినవ్ రెడ్డి,ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకుని ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని, వైద్యుల సూచనల ప్రకారం మందులు వాడుతూ విశ్రాంతి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, వంటికొమ్ము యుగంధర్ రెడ్డి, స్నేహా యూత్ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, నూకల అభినవ్ రెడ్డి,తగు సూచనలు తెలిపారు, వారి వెంట, కాంగ్రెస్ పార్టీ మరిపెడ పట్టణ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు గుండాగాని వేణు, మరిపెడ ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, షేక్ అఫ్జల్, ఎస్సీ సెల్ మరిపెడ పట్టణ అధ్యక్షులు, బాషిపంగు రవికాంత్ ,యూత్ మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జాటోత్ సురేష్ ,కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండాగాని వెంకన్న ,రవి, ప్రమోద్, సయ్యద్ సర్వర్ భాయ్, మెంచు అశోక్ కుమార్ , చింత వెంకన్న కుటుంబ సభ్యులు తదితరులున్నారు.

# సీటీవో అధికారుల తనిఖీలు .కిరాణా దుకాణాలు బంద్



**ముధోల్:19నవంబర్(తెలంగాణ సేన న్యూస్):** మండల కేంద్రమైన ముధోల్ లో సెల్ టాక్స్ అధికారులు (సీటివో) అధికారులు ఆయా దుకాణాలు తనిఖీలను చేపట్టేందుకు వచ్చారు. దీంతో ఇన్కమ్ టాక్స్ అధికారులు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించడానికి వస్తున్న విషయాన్ని తెలుసుకున్న కిరాణా తోపాటు తదితర దుకాణాల యజమానులు ముందస్తుగా బంద్ చేశారు. సుమారు మండల కేంద్రంలో సుమారు 14 కిరాణా దుకాణాలు ఉన్నాయి. అయితే మధ్యాహ్నం ఒంటి గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దుకాణాలు మూసి ఉండడంతో సామాగ్రిని కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు వెనుదిరిగారు. ఏది ఏమైనాప్పటికీ ముందస్తుగా సిటీవో అధికారులు వస్తున్న విషయాన్ని తెలియడంతో కిరాణా దుకాణ యజమానులలో గుబులు పుట్టింది.

# సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలపై కఠిన చర్యలు

## బాసరలో శాంతి భద్రతలపై ఎస్పీ జానకి షర్మిల స్వయంగా పర్యవేక్షణ




**బాసర, నవంబర్ 19:తెలంగాణ సేన న్యూస్.:** నిర్మల్ జిల్లా బాసరలో ఛత్రపతి శివాజీ మహారాజ్ గురించి సోషల్ మీడియాలో యువకుడు చేసిన అనుచిత వ్యాఖ్యలతో స్థానికంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ పరిస్థితిని స్వయంగా దగ్గరుండి పర్యవేక్షించారు. మంగళవారం రాత్రి బాసర చేరుకున్న ఎస్పీ, బుధవారం కూడా పలు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన పికెట్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఎస్పీ మాట్లాడుతూ, “ప్రస్తుతం బాసరలో ఎలాంటి ఉద్రిక్త పరిస్థితులు లేవు. సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను ఎవరూ నమ్మొద్దు. బాసర పూర్తిగా శాంతియుతంగా ఉంది” అని స్పష్టం చేశారు. అమ్మవారి దర్శనార్థం ప్రతిరోజూ వేలాది భక్తులు వచ్చే పవిత్ర ప్రదేశమైన బాసర ప్రశాంతతను భంగం కలిగించే ప్రయత్నాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. “బయట నుంచి వచ్చి చేసే అల్లరి మూకల పనులకు బాసర యువత బలి కావొద్దు” అని ఆమె పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో సామాజిక ఐక్యతకు భంగం కలిగించేలా అనుచిత వ్యాఖ్యలు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసిన ఎస్పీ, “చట్టాన్ని ఎవ్వరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దు. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పోలీసు శాఖ అన్ని చర్యలు తీసుకుంటోంది” అని తెలిపారు. బాసరలో పరిస్థితులన్ని నియంత్రణలో ఉన్నాయని, ప్రజలు ఎలాంటి అపోహలకు లోను కావద్దని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# కబడ్డీ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్...





**రాజన్న సిరిసిల్ల, నవంబర్ 19 ( తెలంగాణ సేన) :** రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియం లో జిల్లా కబడ్డీ అసోసిషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా జూనియర్ కబడ్డీ శిక్షణ శిబిరాన్ని,ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన కబడ్డీ మ్యాటును రాష్ట్ర ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో క్రీడాకారులు ముందుకు వస్తే రాష్ట్ర స్థాయిలో క్రీడలను నిర్వహించడానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. ఇటీవల క్రికెట్ క్రీడాకారులకు సిరిసిల్ల జిల్లా కేంద్రంలో క్రీడా మైదానాలు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో కబడ్డీ క్రీడాకారులకు ఇచ్చిన మాట ప్రకారం కబడ్డీ మ్యాట్ మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.

# ఏపీలో జోరుగా పన్నుల రాబడి

## 7 నెలల్లోనే సగం వచ్చేసింది

## ఏడాదికి అంచనా రూ.1,66,573 కోట్లు

## ఏపీ లెక్కలు విడుదల చేసిన కాగ్




రాష్ట్రంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో అంచనా వేసిన పన్ను ఆదాయంలో రాబడి సగం మేర ఖజానాకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం మీద రాష్ట్ర పన్నుల రాబడి రూ.1,66,573.09 కోట్లుగా అంచనా వేశారు. అక్టోబరు నెలాఖరుకు రూ.82,983.17 కోట్లు వచ్చింది. ఏడు నెలల్లో సగం రాబడి సాధించింది. బడ్జెట్ అంచనాలతో పోలిస్తే జీఎస్టీ వసూళ్లలో 52.49%, అమ్మకపు పన్నులో 49.10%, కేంద్ర పన్నుల్లో వాటా 56% సాధించింది. మొత్తం మీద రాష్ట్ర రెవెన్యూ రాబడి రూ.91,638 కోట్లకు చేరింది. ఇది ఏడాది మొత్తం అంచనాల్లో 42.04%.అప్పులు రూ.67,283.53 కోట్లు: ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం మీద రూ.79,926.89 కోట్ల నికర అప్పు తీసుకుంటామని బడ్జెట్ అంచనాల్లో పేర్కొన్నారు. ఏడు నెలల్లో రూ.67,283.53 కోట్ల నికర రుణం కాగ్ లెక్కల్లో చూపించారు. ఇందులో రూ.37,178.69 కోట్ల నికర ప్రజా రుణం, మరో రూ.30,104.83 కోట్ల నికర ప్రజాఖాతా మొత్తాలు వినియోగించుకున్నట్లు వివరించారు. పన్నుల రాబడికి తోడు పన్నేతర రాబడి, కేంద్రం నుంచి వచ్చిన గ్రాంట్లు కలిపి మొత్తం రూ.91,638.98 కోట్ల రెవెన్యూ రాబడి ఈ ఏడు నెలల్లో సాధించారు. అప్పుల తదితర మూలధన వసూళ్లు కూడా కలిపి మీద ఏడు నెలల్లో రూ.1,58,960 కోట్లు ఖజానాకు చేరాయి. ఆస్తుల సృష్టికి రూ.13,942.50 కోట్లు: ఏడు నెలల్లో రాష్ట్రం ఆస్తుల సృష్టికి ఉపయోగపడే ఖర్చు రూ.13,942.50 కోట్లు చేసింది. ఇది బడ్జెట్ అంచనాల్లో దాదాపు 35%. రెవెన్యూ ఖర్చులను రూ.1,39,444.97 కోట్లుగా పేర్కొంది. రెవెన్యూ రాబడితో పోలిస్తే ఖర్చు ఎక్కువగా ఉంది. రెవెన్యూ లోటు బడ్జెట్ అంచనాల్లో ఏడు నెలలకు 144.05% ఉంది. ఏడాది అంచనాలతో పోలిస్తే రెవెన్యూ లోటు ఇప్పటికే 44% అధికంగా ఉంది.

**పన్నుల రాబడి అంచనాలు, సాధించింది (అంకెలన్నీ రూ.కోట్లలో)**

| అంశం | ఏడాది బడ్జెట్ మొత్తం అంచనా | అక్టోబరు నెలాఖరు వరకు వచ్చింది |
|---|---|---|
| జీఎస్టీ | 57,477.15 | 30,170.98 |
| స్టాంపులు, రిజిస్ట్రేషన్ల వసూళ్లు | 13,150. 44 | 6,227.48 |
| భూమి శిస్తు | 221.94 | 98.03 |
| అమ్మకపు పన్ను | 20,873.65 | 10,249.14 |
| రాష్ట్ర ఎక్సైజ్ డ్యూటీ | 27,097.26 | 9,998.00 |
| కేంద్ర పన్నుల్లో వాటాలు | 40,807.28 | 23,017.05 |
| ఇతర పన్నులు, సుంకాలు | 6,945.37 | 3,222.49 |
| మొత్తం పన్నుల రాబడి | 1,66,573.09 | 82,983.17 |

సీఐఐ సమ్మిట్ సూపర్ హిట్ - 613 ఒప్పందాలు - రూ.13.25 లక్షల కోట్ల పెట్టుబడులు: చంద్రబాబు

ఇదిలా ఉండగా మరోవైపు 5 ఏళ్లలో రూ.50 లక్షల కోట్ల పెట్టుబడులే లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం పని చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. విశాఖ సీఐఐ సమ్మిట్ చరిత్ర తిరగరాసేలా సూపర్ హిట్ అయ్యిందని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన 17 నెలల్లో రూ.20 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు సాధించామన్నారు. విశాఖ వేదికగా జరిగిన 30వ సీఐఐ 2 రోజుల భాగస్వామ్య సదస్సులో 613 ఒప్పందాలు ద్వారా 13.25 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని సీఎం చంద్రబాబు వెల్లడించిన విషయం తెలిసిందే. తద్వారా 16 లక్షలకు పైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'పరకామణి కేసు' సాక్షులకు భద్రత కల్పించండి

## సీఐడీ డీజీకి హైకోర్టు ఆదేశం

## పరకామణి చోరీ కేసులో ఫిర్యాదుదారుడు ఏవీఎస్వోగా పనిచేసిన సీఐ స్థాయి అధికారి వై.సతీష్‌కుమార్ అసహజ రీతిలో మరణం

## కేసులో నిందితుడు సీవీ రవికుమార్, సాక్షులకు భద్రత కల్పించాలన్న హైకోర్టు




తిరుమల శ్రీవారి పరకామణిలో చోరీ కేసు విషయంలో హైకోర్టు మంగళవారం కీలక ఉత్తర్వులిచ్చింది. చోరీ కేసులో ఫిర్యాదుదారుడు, పరకామణిలో సహాయ విజిలెన్స్ భద్రత అధికారి(ఏవీఎస్వో)గా పనిచేసిన సీఐ స్థాయి అధికారి వై.సతీష్‌కుమార్ తిరుపతిలో దర్యాప్తు అధికారి ముందు హాజరయ్యేందుకు వెళుతూ అసహజ రీతిలో మరణించడం న్యాయస్థానాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందని వ్యాఖ్యానించింది. ఈ నేపథ్యంలో కేసులో నిందితుడు సీవీ రవికుమార్, సాక్షులకు దర్యాప్తు పూర్తయ్యేవరకు పోలీసు భద్రత కల్పించాలని సీఐడీ డీజీని ఆదేశించింది.మరోవైపు సీఐడీ డీజీ పర్యవేక్షణలో దిగువస్థాయి అధికారులు కేసును దర్యాప్తు చేసేందుకు వెసులుబాటు ఇచ్చింది. నిందితుడు రవికుమార్, ఆయన కుటుంబసభ్యుల ఆస్తుల విషయంలో ఏసీబీ డీజీ ఆధ్వర్యంలో దిగువస్థాయి అధికారులు దర్యాప్తు చేసేందుకు అవకాశం కల్పించింది. దిగువస్థాయి సిబ్బంది దర్యాప్తు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ సీఐడీ డీజీ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై సానుకూలంగా స్పందించింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గన్నమనేని రామకృష్ణప్రసాద్ మంగళవారం ఈ మేరకు కీలక ఉత్తర్వులిచ్చారు. తదుపరి విచారణను డిసెంబరు 2కు వాయిదా వేశారు.పరకామణిలో చోరీ కేసును టీటీడీ బోర్డు, అధికారుల అనుమతి లేకుండా ఏవీఎస్వో సతీష్‌కుమార్ నిందితుడు రవికుమార్‌తో కలిసి లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడం, దాని వెనుక జరిగిన పరిణామాలపై దర్యాప్తు చేయాలని సీఐడీ డీజీని ఆదేశిస్తూ గత నెల 27న హైకోర్టు ఉత్తర్వులిచ్చింది. మరోవైపు చోరీకి పాల్పడిన రవికుమార్, ఆయన కుటుంబసభ్యులు కూడబెట్టిన స్థిర, చరాస్తులతో పాటు బ్యాంక్ ఖాతాలపై ఏసీబీ డీజీ ర్యాంక్ పోలీసు అధికారి దర్యాప్తు చేయాలని ఆదేశించింది. రిజిస్ట్రేషన్లు, ఇతర మార్గాల ద్వారా రవికుమార్, ఆయన కుటుంబసభ్యులు విక్రయించిన, ఇతరులకు కేటాయించిన ఆస్తులపై దర్యాప్తు చేయాలని స్పష్టంచేసింది. ఆ ఆస్తులను వారి ఆదాయానికి తగినట్లుగానే ఆర్జించారా? లేదా? అనే కోణంలో దర్యాప్తు చేయాలంది. ఈ వ్యాజ్యం విచారణకు రాగా అదనపు పీపీ పాణిని సోమయాజి వాదనలు వినిపిస్తూ సీఐడీ డీజీ, ఏసీబీ డీజీ స్థాయి అధికారులు కేసు దర్యాప్తు చేయాలని గతంలో జారీచేసిన ఉత్తర్వులను సవరించాలని కోరుతూ అనుబంధ పిటిషన్ వేశామన్నారు. డీజీల పర్యవేక్షణలో దిగువస్థాయి అధికారులు దర్యాప్తు చేసేందుకు వెసులుబాటు కల్పించాలన్నారు. అందుకు న్యాయమూర్తి సానుకూలంగా స్పందిస్తూ ఉత్తర్వులిచ్చారు.

**పరకామణి కేసు ఫిర్యాదుదారు సతీష్‌ది హత్యే! - ప్రాథమికంగా నిర్ధరించిన వైద్యులు**

టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీశ్‌కుమార్ మృతి దర్యాప్తులో పోలీసులు వేగం పెంచారు. తాడిపత్రి కోమలి రైల్వే ట్రాక్ వద్ద హత్యకు సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్‌ను చేశారు. రన్నింగ్ ట్రైన్ నుంచి బొమ్మలను తోసి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేశారు. దీనికి సంబంధించిన వివరాలను 2 డ్రోన్ కెమెరాలతో పోలీసులు చిత్రీకరించారు. టీటీడీ మాజీ ఏవీఎస్వో సతీశ్ మృతిని హత్యగా నిర్ధరిస్తూ ఇప్పటికే కేసు నమోదైంది. చివరకు ఇది హత్యేనని వైద్యులు వెల్లడించారు. టీటీడీ పరకామణి చోరీ కేసులో ఫిర్యాదుదారుగా సతీశ్‌కుమార్ (మృతుడు) ఉండటం గమనార్హం.

# కోటి మంది మహిళలకు చీరల పంపిణీ

## మీకు కావాలంటే ఇవి పక్కా ఉండాల్సిందే!

## ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని మహిళలకు చీరల పంపిణీ

## 18 ఏళ్లు దాటి తెల్లరేషన్ కార్డున్న మహిళలందరికీ చీరలు



రాష్ట్రంలో మరో ప్రతిష్ఠాత్మక పథకానికి ప్రభుత్వం ఇవాళ శ్రీకారం చుట్టనుంది. ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. హైదరాబాద్ నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నివాళి అర్పించి లాంఛనంగా చీరల పంపిణీ ప్రారంభిస్తారు.

**సచివాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ :** అనంతరం సచివాలయం నుంచి గ్రామీణ మహిళలతో సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖాముఖి మాట్లాడతారు. కలెక్టరేట్ల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొంటారు. సిరిసిల్లలో సుమారు 8వేల మంది చేనేత కార్మికులు చీరలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే సుమారు 65 లక్షల చీరలు పంపిణీకి సిద్ధమయ్యాయి. మరో 35 లక్షల చీరలు తయారు చేయాల్సి ఉన్నందున రెండు విడతల్లో పంపిణీ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది.

**తొలి విడతలో గ్రామీణ ప్రాంతాల మహిళలకు :** మొదటి విడతలో నేటి(నవంబరు 19) నుంచి డిసెంబరు 9 వరకు గ్రామీణ ప్రాంతాల మహిళలకు చీరలు ఇవ్వనున్నారు. రెండో విడతలో మార్చి 1 నుంచి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం వరకు పట్టణ ప్రాంతాల్లోని మహిళలకు చీరలు పంపిణీ చేయనున్నారు. రాష్ట్రంలో 18 ఏళ్లు దాటిన తెల్లరేషన్ కార్డులు ఉన్న మహిళలందరికీ చీరలు ఇచ్చేలా సెర్ప్ ప్రణాళికలు సిద్ధం చేసింది. చీరలు పొందిన మహిళలందరినీ స్వయం సహాయక సంఘాల్లో చేర్పించేలా సెర్ప్ కసరత్తు చేస్తోంది.రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మంది మహిళలు స్వయం సహాయక సంఘాల్లో ఉన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాదాపు 95 శాతం మంది మహిళలు పొదుపు సంఘాల్లో ఉన్నారు. చీరల పంపిణీ ద్వారా మున్సిపాల్టీలు, కార్పొరేషన్లలోనూ స్వయం సహాయక బృందాల్లోనూ సభ్యులు పెరుగుతారని ప్రభుత్వం భావిస్తోంది.

**అధికారులకు సూచనలు :** ఇందిరమ్మ చీరల పంపిణీపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. అర్హులైన మహిళందరికీ ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు తెలిపారు. మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని స్పష్టం చేశారు. సాంకేతికతను వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

# సౌదీలోనే మృతుల అంత్యక్రియలు

## బయలుదేరి వెళ్లిన వారి కుటుంబ సభ్యులు

## సౌదీ అరేబియాలో ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది మృతి

## 35 మంది మృతుల బంధువులు, హజ్‌హౌస్ ప్రతినిధుల పయనం

## బంధువుల డీఎన్‌ఏ ద్వారా మృతదేహాలను గుర్తించనున్న వైద్యులు



ఉమ్రా యాత్రకు వెళ్లి అనుకోని ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులు హైదరాబాద్ నుంచి సౌదీ అరేబియాకు బయల్దేరివెళ్లారు. వీరిలో మృతుల కుటుంబసభ్యులు 35 మంది, హజ్ హౌస్ ప్రతినిధులు నలుగురు ఉన్నారు. డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాక మరణ ధ్రువపత్రాలు జారీ చేయనున్నారు. మృతుల అంత్యక్రియలు సౌదీలో గురువారం జరిగే అవకాశం ఉందని అధికారవర్గాల ద్వారా తెలిసింది.

**35 మందిని ఎంపిక చేసి :** సౌదీ అరేబియా ప్రమాద మృతుల కుటుంబ సభ్యుల్ని ఆ దేశానికి పంపించేందుకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. 45 మంది మృతుల్లో కొన్ని కుటుంబాల నుంచి 35 మందిని ఎంపిక చేసి పంపించారు. హజ్‌హౌస్ ప్రతినిధులు నలుగురు కూడా వీరితోపాటే వెళ్తున్నారు. హైదరాబాద్ నాంపల్లిలోని హజ్‌హౌస్ నుంచి మంగళవారం రాత్రి 10 గంటలకు రెండు ప్రత్యేక బస్సుల్లో శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి అక్కడి నుంచి సౌదీకి పయనమయ్యారు.కుటుంబీలకు బస, స్థానికంగా ప్రయాణించేందుకు వీలుగా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇప్పటికే మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి అజారుద్దీన్ నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వ బృందం సౌదీ అరేబియా చేరుకుని ఆ దేశ చట్టాల ప్రకారం ప్రక్రియ పూర్తయ్యేలా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. సౌదీలోని భారత రాయబార కార్యాలయం, స్థానిక అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నారు.

**కుటుంబ సభ్యుల డీఎన్ఏ మృతులతోం పోల్చి :** ప్రమాదంలో మృతులకు డీఎన్ఏ పరీక్షలు పూర్తయ్యాకే సౌదీ ప్రభుత్వం అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. మంటల ధాటికి మృతదేహాలన్నీ గుర్తుపట్టలేనంతగా కాలిపోయాయి. మృతదేహాలు ఎవరివో గుర్తించాలంటే కచ్చితంగా డీఎన్ఏ పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. హైదరాబాద్ నుంచి వెళ్లిన కుటుంబ సభ్యుల డీఎన్ఏ సేకరించి మృతులతో పోల్చి వారెవరో గుర్తిస్తారు. ఆ తర్వాత మరణ ధ్రువపత్రాలను కుటుంబ సభ్యులకు అందిస్తారు. మృతులు అక్కడి పౌరులు కాకపోవడం రెండు దేశాల మధ్య వ్యవహారం కావడంతో అధికార ప్రక్రియ పూర్తి చేశాక అంత్యక్రియలు నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొంటున్నారు. నాలుగు ఆసుపత్రుల్లో మృతదేహాలను భద్రపరిచారు. అన్నింటిని ఒకేచోటకు చేర్చి తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తారు."మా కుటుంబ సభ్యుల అంత్య క్రియలు సౌదీలోనే చేస్తాం. దీనికోసం ప్రభుత్వమే మాకు అన్ని విధాల సహకరిస్తుంది. మా కుటుంబ సభ్యులు హజ్ యాత్రకోసం వెళ్లారు. ప్రమాదవశాత్తు మరణించారు. ప్రభుత్వ సహకారంతో మేము సౌదీ వెళుతున్నాము."

**- మృతుల బంధువులు**

**ఒకే కుటుంబంలో 18 మంది మృతి :** సౌదీ అరేబియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 45 మంది చెందిన విషయం తెలిసిందే. చనిపోయిన వారిలో విద్యనగర్ నల్లకుంటకు చెందిన రైల్వే రిటైర్డ్ ఉద్యోగి నసీరుద్దీన్ (65) కుటుంబంలోని 18 మంది దుర్మరణం పాలయ్యారు. వీరిలో నసీరుద్దీన్, ఆయన భార్య ముగ్గురు కుమార్తెలు, కుమారులు, కోడళ్లు వారి పిల్లలు అంతా కలిపి 18 మంది మృత్యువాత పడ్డారు. వీరిలో 10 మంది పిల్లలు ఉన్నారు.

**నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్ :** విద్యానగర్‌లోని నసీరుద్దీన్ ఇంటికి టీపీసీసీ చీఫ్? మహేశ్ కుమార్‌గౌడ్ వెళ్లి వారి బంధువులను ఓదార్చారు. ఒకే కుటుంబంలో 18 మంది మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎంఐఎం ఎమ్మెల్సీ రహ్మత్ బేగ్ నసీరుద్దీన్ కూడా మృతుల బంధువులను పరామర్శించారు.

# తెలంగాణ హైకోర్టు సంచలన తీర్పు

## పదేళ్ల క్రితం నిర్వహించిన గ్రూప్-2 రద్దు

## 2015-16 గ్రూప్-2 పరీక్షను రద్దు చేసిన హైకోర్టు

## హైకోర్టు ఆదేశాలను టీజీపీఎస్సీ ఉల్లంఘించిందన్న జడ్జి

## పునర్మూల్యాంకనం తర్వాత అర్హుల జాబితా ప్రకటించాలని ఆదేశం



2015-16 గ్రూప్-2ను రద్దు చేస్తూ మంగళవారం హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. నాటి ఎంపిక జాబితాను కొట్టివేసింది. హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా డబుల్ బబ్లింగ్, వైట్‌నర్ వినియోగం, తుడిపివేతలున్న పార్ట్-బి పత్రాలను పునర్ మూల్యాంకనం చేయడం చెల్లదని పేర్కొంది. హైకోర్టు తీర్పు, సాంకేతిక కమిటీ సిఫార్సులకు విరుద్ధంగా వ్యవహరించే అధికారం తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు లేదని తేల్చి చెప్పింది. జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేనని తేల్చి చెప్పింది.2019 అక్టోబరు 24న ఇచ్చిన ఫలితాలు ఏకపక్షమని, చట్టవిరుద్ధమని వాటిని రద్దు చేసింది. సాంకేతిక కమిటీ సిఫార్సులు, హైకోర్టు తీర్పునకు అనుగుణంగా తిరిగి మూల్యాంకనం నిర్వహించి అర్హుల జాబితాను విడుదల చేసి నియామకాలు చేపట్టాలని ఈ ప్రక్రియను 8వారాల్లో పూర్తి చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్‌కు ఆదేశాలు జారీ చేసింది. దిద్దుబాటు, వైట్‌నర్ వినియోగం, డబుల్ బబ్లింగ్ జరిపిన వాటిని మూల్యాంకనం చేయడం ద్వారా చేపట్టిన నియామకాలను రద్దు చేయాలంటూ పలువురు దాఖలు చేసిన 6 పిటిషన్‌లపై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ చేపట్టి ఈమేరకు తీర్పు వెలువరించారు.

**2015లో గ్రూప్-2 నోటిఫికేషన్ :** గ్రూప్-2 కింద 13 కేటగిరీల్లో 1,032 పోస్టుల భర్తీకి 2015 నోటిఫికేషన్ జారీ కాగా 2016లో అనుబంధ నోటిఫికేషన్ జారీ అయింది. 2016 నవంబరు 11, 13 తేదీల్లో రాత పరీక్షలు జరిగాయి. ప్రశ్నపత్రం బుక్‌లెట్‌కు, ఓఎంఆర్ షీట్లకు పొంతన కుదరకపోవడంతో ఈ సమస్య పరిష్కారానికి 2016 డిసెంబరులో కమిషన్ సాంకేతిక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ అధ్యయనం చేసి 2017 మార్చిలో నివేదిక సమర్పించింది.ప్రశ్న పత్రంలోని బుక్‌లెట్ నంబరు, ఓఎంఆర్ నంబరు ఒకటే ఉండాలని అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు భావించడం వల్లే ఈ గందరగోళం తలెత్తిందని కమిటీ నివేదికలో పేర్కొంది. ఓఎంఆర్ షీట్ పార్ట్-ఏలోని అభ్యర్థి వ్యక్తిగత వివరాలకు సంబంధించి చిన్నచిన్న పొరపాట్లు ఉంటే మన్నించవచ్చని అయితే పార్ట్-బీలోని 150 ప్రశ్నల జవాబులకు ఏదైనా తుడిచివేత, వైట్‌నర్ వాడినట్లయితే వాటిని మూల్యాంకనం చేయరాదని కమిటీ సిఫార్సు చేసింది.

**పలువురు పిటిషన్ దాఖలు :** ఈ వ్యవహారంపై కొందరు హైకోర్టును ఆశ్రయించగా సింగిల్ జడ్జి మాన్యువల్‌గా మూల్యాంకనం చేయాలని ఉత్తర్వులు ఇచ్చారు. దీనిపై హైకోర్టు డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించగా ఇరుపక్షాల వాదనలను విని సాంకేతిక కమిటీ సిఫార్సులను సమర్థిస్తూ వాటి ప్రకారం మూల్యాంకనం చేపట్టాలంటూ 2019 జూన్ 6న తీర్పు వెలువరించింది. హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన తీర్పు అమలు ముసుగులో ఓఎంఆర్ షీట్‌లలో వైట్‌నర్, తుడిచివేతలకు పాల్పడిన అభ్యర్థుల పత్రాలను మూల్యాంకనం చేయడం ద్వారా ఆ తీర్పు స్ఫూర్తికి విరుద్ధంగా కమిషన్ వ్యవహరించిందని పలువురు పిటిషన్‌లు దాఖలు చేశారు.జవాబు పత్రాల్లో ట్యాంపరింగ్ జరిగిందని స్పష్టంగా కనిపిస్తున్నప్పుడు వాటిని పక్కన పెట్టకపోవడం కమిషన్ వైఫల్యమేని హైకోర్టు వ్యాఖ్యానించింది. కేవలం ఓఎంఆర్ షీట్‌లోని పార్ట్-ఏ లోని తప్పులను సరిదిద్దడానికే సాంకేతిక కమిటీ, హైకోర్టు అనుమతించిందని పేర్కొంది. దీనికి విరుద్ధంగా పార్ట్-బీలో ప్రశ్నలను మూల్యాంకనం చేసే అధికారం కమిషన్‌కు లేదని ఇది పరీక్ష సమగ్రతను దెబ్బతీస్తుందని వ్యాఖ్యానించింది. అన్ని పేపర్లకు మూల్యాంకనాన్ని విస్తరించడం చట్టవిరుద్ధం, ఏకపక్షమని హైకోర్టు తేల్చి చెప్పింది. ఇది కమిషన్ చట్టబద్ధ అధికారాల పరిధిని దాటి వ్యవహరించడమేనని తెలిపింది.

**భౌతిక, వీడియోగ్రఫీ ద్వారా పర్యవేక్షణ జరగాలి :** అందువల్ల 2019 అక్టోబరు 24న విడుదల చేసిన ఎంపిక జాబితాను రద్దు చేస్తున్నామని తీర్పునిచ్చింది. హైకోర్టు, సాంకేతిక కమిటీ సిఫార్సుల మేరకు 8 వారాల్లో తిరిగి మూల్యాంకనం చేపట్టి నియామక ఉత్తర్వులు జారీ చేయాలని ఆదేశించింది. అక్రమాల నివారణకు భవిష్యత్తులో ఓఎంఆర్ షీట్‌లో పేర్కొన్న సూచనలకు కట్టుబడి ఉండాలని భౌతిక, వీడియోగ్రఫీ ద్వారా పర్యవేక్షణ జరగాలని సూచించింది.భౌతికంగా రీవాల్యుయేషన్ చేపట్టాలన్న ఉత్తర్వులను హైకోర్టు డివిజన్ బెంచ్ రద్దు చేసిందని టీజీపీఎస్సీ తెలిపింది. యాంత్రిక వ్యవస్థ ద్వారా జరిగిన మూల్యాంకనంలో పక్షపాతానికి, దురుద్దేశాలకు అవకాశం లేదని పేర్కొంది. ఇప్పటికే నియామకాలు పూర్తయ్యాయని వారంతా విధుల్లో ఉన్నారని టీజీపీఎస్సీ వివరించింది. దురుద్దేశం, పక్షపాతం ఉంటేనే కోర్టులు జోక్యం చేసుకోవాలని లేదంటే నియామక ప్రక్రియలోకి న్యాయవ్యవస్థ వెళ్లకూడదని సుప్రీంకోర్టు వెల్లడించిందని గుర్తు చేసింది. హైకోర్టు తాజాగా ఇచ్చిన తీర్పులోని అంశాలను టీజీపీఎస్సీ అధ్యయనం చేస్తోంది. కోర్టునుంచి అధికారికంగా తీర్పు కాపీ అందిన తర్వాత బోర్డు సమావేశం కానుంది.

# హిడ్మా ఎన్‌కౌంటర్ వేళ మావోయిస్టులకు మాజీ నేత మల్లోజుల వేణుగోపాల్ పిలుపు

## మావోయిస్టులు లొంగిపోవాలన్న మాజీ నేత వేణుగోపాల్

## హిడ్మా సహా ఆరుగురి మృతిపై తీవ్ర విచారం

## మారిన పరిస్థితుల్లో సాయుధ పోరాటం సాధ్యం కాదని వెల్లడి

## రాజ్యాంగబద్ధంగా ప్రజల్లో ఉండి పోరాడాలని సూచన

## లొంగిపోయేవారు తనను సంప్రదించాలని ఫోన్ నంబర్ విడుదల



మావోయిస్టులు సాయుధ పోరాటాన్ని విడనాడి, జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు మాజీ నేత మల్లోజుల వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఏజెన్సీ ప్రాంతంలో వరుస ఎన్‌కౌంటర్లు జరుగుతున్న నేపథ్యంలో ఆయన ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తాజాగా జరిగిన ఎన్‌కౌంటర్‌లో కీలక నేత హిడ్మాతో పాటు ఆరుగురు మావోయిస్టులు మరణించడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు."మారిన పరిస్థితుల దృష్ట్యా ఇప్పుడు సాయుధ పోరాటం కొనసాగించడం సాధ్యం కాదు. దేశం మారుతోంది, పరిస్థితులు కూడా మారుతున్నాయి. ఇలాంటి సమయంలో ఎన్‌కౌంటర్లలో అనవసరంగా ప్రాణాలు కోల్పోవడం బాధాకరం" అని వేణుగోపాల్ పేర్కొన్నారు. ఆయుధాలు వీడి ప్రజల్లోకి వచ్చి రాజ్యాంగబద్ధంగా పోరాటాలు చేయాలని ఆయన మావోయిస్టులకు సూచించారు.లొంగిపోవాలనుకునే మావోయిస్టులకు తాను సహాయం చేస్తానని వేణుగోపాల్ హామీ ఇచ్చారు. అలాంటి వారు ఎవరైనా తనను నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఇందుకోసం తన ఫోన్ నంబర్ 8856038533 ను ఆయన బహిరంగంగా వెల్లడించారు. ఈ నంబర్‌కు ఫోన్ చేసి తనతో మాట్లాడాలని కోరారు. హిడ్మా వంటి కీలక నేతల మరణం ఉద్యమానికి తీరని లోటని, ఇకనైనా ప్రాణనష్టాన్ని ఆపాలని ఆయన అన్నారు.

## వారికి మళ్లీ ఎందుకీ ఆశలు?



వారికి తెలంగాణపై కేసీఆర్ ప్రభుత్వం ఉన్నంతకాలం ఆశలు కలుగలేదు. ఆశల మాట అట్లుంచండి, ఇటు కన్నెత్తి చూసే సాహసం కూడా చేయలేదు. ఆ విధమైన సాహసాలు, ఆశలు ఇక్కడ రేవంత్‌రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదలయ్యాయి. ఆయన పాలనను ఏడాది పాటు చూసిన వెనుక రెండవ సంవత్సరం నడుస్తుండగా.

ఇక్కడ రెండవ సంవత్సరం వచ్చేసరికి అటు ఏపీలో చంద్రబాబు తిరిగి అధికారానికి వచ్చి కుదురుకోవటం మొదలైంది. ఆ విధంగా అక్కడి శక్తులకు, ఇక్కడి శక్తులకు కలిసి, రేవంత్ రెడ్డి కాలం తమకు తగిన అదనుగా తోస్తున్నది. దానితో ఇరువురు కలిసి,

తెలంగాణను పరోక్షంగా తమ అదుపులోకి తీసుకునేందుకు వ్యూహరచన చేసి అమలు జరుపుతున్నారు. తెలంగాణలోని చంద్రబాబు అనుకూల మీడియా ఇందులో తన పాత్ర తాను పోషిస్తున్నది. ఇక్కడ ఒక విషయం గుర్తించాలి. ఈ తరహా ఆశలు, వ్యూహాలు చంద్రబాబు వర్గాన్ని కేంద్రంగా చేసుకొని వారి చుట్టూ తిరుగుతున్నవే.

అక్కడి సామాన్య ప్రజలలో ఇటువంటి ఆలోచనలు కనిపించటం లేదు. అట్లాగే, కోస్తాంధ్ర ప్రాంతాన్ని మినహాయిస్తే రాయలసీమ, ఉత్తరాంధ్రలతో పాటు, గోదావరి సీమలోనూ దీనితో మమేకత ఏమీ లేదు. అనగా,

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటును ఏ వర్గాలైతే శతవిధాలా వ్యతిరేకించి విఫలమయ్యాయో, తిరిగి వారికే ఈ ఆశలన్న మాట. ఒకసారి ఉద్యమకాలానికి వెళ్లి చూద్దాం. అప్పుడు ఇదే వర్గం తెలంగాణ ఏర్పాటును మనసా వాచా కర్మణా వ్యతిరేకించింది. అందుకు కారణం వారి ప్రయోజనాలని తెలిసిందే గనుక తిరిగి చెప్పుకోనక్కరలేదు. అయితే, వారి తరహా ప్రయోజనాలేవీ లేని ఉత్తరాంధ్ర, గోదావరి, రాయలసీమ వాసులు చివరికి కోస్తాంధ్రకు చెందిన బడుగు బలహీన వర్గాలవారు కూడా ఆ వ్యతిరేకతలో భాగం కాలేదు.

అక్కడ సృష్టి అయిన సమైక్యాంధ్ర ఉద్యమం కేవలం దోపిడీదారులైన ధనిక వర్గాల వారిదని వారికి అవగాహన కలిగింది. కనుకనే ఆ ఉద్యమంలో వారు భాగస్వాములు కాలేదు. అయినా, పాలకులకు, ధనికులకు రకరకాల బలాలు ఉంటాయి గనుక వాటిని ఉపయోగించి కృత్రిమ ఉద్యమపు గాలి బుడగ ఒకటి సృష్టించి, కొద్దికాలం కృత్రిమంగా నడిపారు. ఆ బుడగలోని గాలి త్వరలోనే దిగిపోతూ చివరికి పేలిపోయింది. ఇదంతా నా పర్యటనలలో కండ్లారా చూసిన విషయం. అంతేకాదు. తెలంగాణ ఏర్పడితే తమ పరిస్థితి ఏమిటని ఆంధ్ర ప్రాంతంలోని వారికి, అంతకన్న ఎక్కువగా అప్పటికే హైదరాబాద్‌తో పాటు తెలంగాణ జిల్లాలలో నివసిస్తున్న వారికి కొద్ది సంశయాలు ఏమైనా ఉంటే, అవి కేసీఆర్ పాలన మొదలైన స్వల్పకాలంలోనే సమసిపోయాయి.

ఆ సమాచారాలు ఆంధ్ర జిల్లాలకు రోజువారీగా చేరుతుండేవి. దీనంతటిలోని ఒక విశేషం, ఇక్కడి ఆంధ్రులకు, అక్కడి ఆంధ్రులకు కూడా కేసీఆర్ పాలన పట్ల ఆశ్చర్యంతో కూడిన సదభిప్రాయం కలగటం. తమకు కూడా అటువంటి పాలకుడుంటే బాగుండును కదా అనే మాట సర్వ సాధారణంగా మారింది. అప్పటికి కేసీఆర్ మొదటిసారి ప్రభుత్వాన్ని నడుపుతుండగా, ఆంధ్రలో నడుపుతున్న నాయకుడు ఉద్ధండునిగా ప్రచారం పొందిన అనుభవజ్ఞుడు.

ఈ విధమైన తేడాల వల్లనే ఆంధ్ర ప్రజలు రెండవ ఎన్నికలో చంద్రబాబును చిత్తుగా ఓడించి తెలంగాణలో కేసీఆర్ పార్టీకి మూకుమ్మడిగా ఓటు వేశారు. మొన్న మూడవసారి సైతం, చంద్రబాబు పార్టీ ఎన్ని కుయుక్తులు పన్నినా హైదరాబాద్ ఆంధ్రులంతా కేసీఆర్‌ను బలపరిచారు. ఈ విధమైన ఉద్యమకాలం నేపథ్యాన్ని, వరుసగా మూడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యాన్ని సమీక్షిస్తే అర్థమయ్యేదేమిటి? మొదట 1956లో తెలంగాణను ఆక్రమించిన వారు, తర్వాత నుంచి ఒప్పందాలను ఉల్లంఘించినవారు, ఉద్యమాలను అణచివేసినవారు,

2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడేవరకు ఈ ప్రాంతాన్ని అంతర్గత వలసగా మార్చుకొని దోపిడీ చేసినవారు, రాష్ట్రం రాకుండా శతవిధాల ప్రయత్నించినవారు, ఏర్పడిన తర్వాత సైతం విభజన సమస్యలను మిగిల్చి ఇబ్బందులు పెడుతున్నవారు, తమ పూర్వకాలపు అనుచరుడు రేవంత్‌రెడ్డి అసమర్థతను, విధేయతను ఉపయోగించుకుంటూ తెలంగాణను తమ పరోక్ష జాగీరుగా మార్చుకొనజూస్తున్న వారు అందరిదీ ఒకే జాతి, అదే వారసత్వం. మెర్కంటైల్ ఇంపీరియలిజం, భౌగోళిక వలసవాదం, సామ్రాజ్యవాదం, నయా వలసవాదం, ఆర్థిక-సాంకేతిక శాస్త్ర వలసవాదం, తర్వాత ట్రంప్ కాలపు టారిఫ్ వలసవాదం వలె, ఈ వర్గపు దోపిడీదారులు బహు రూపాలలో అవతరిస్తూ జాగీర్లు నడుపజూస్తుంటారు.

కానీ, ఈ వర్గాల వెంట సామాన్య ప్రజలుండరు. ప్రస్తుతం చంద్రబాబు సాగిస్తున్న నయా జాగీర్ చాణక్యంలోనూ తన వెంట ఇక్కడి సామాన్య ఆంధ్రులు గాని, అభివృద్ధినీ, ప్రశాంత జీవనాన్ని, తెలంగాణ ప్రజలతో ప్రేమపూర్వక సంబంధాల కొనసాగుదలను కోరుకునేవారు గానీ లేరు. ఆ విధంగా చంద్రబాబు ఒక ఒంటరి. ఇతరత్రా తన వర్గానికే చెందినప్పటికీ తన వలె ఆలోచించని వారు అనేకులు గనుక ఆ విధంగానూ ఒంటరి.

తనతో చేయి కలిపితే వచ్చేదీ పోయేదీ లేదు గనుక 'చేయి కలిపే చూద్దాము రామా హరీ' అనుకునే సినిమా నట నాయకుని భాగస్వామ్య ప్రయోజనం శూన్యం గనుక అట్లానూ ఒంటరి. తెలంగాణలో చంద్రబాబుతో పొత్తు నిప్పును ముట్టుకోవటమేనని బీజేపీకి తెలుసు గనుక ఆ విధంగానూ ఒంటరి. చివరికి తన వెంట నిజంగా నిలిచేది తన సామంత మీడియా మాత్రమే.

సామ్రాజ్యవాద చరిత్రలోనే కాదు, అంతర్గత వలసల చరిత్రలోనూ ఆసక్తికరమైన పరిస్థితి ఒకటి కనిపిస్తుంది. దోపిడీదారులు తమ ఓటమిని ఓడిన తర్వాత కూడా అంగీకరించరు. ఆ కొత్త స్థితిని స్వీకరించి అందుకు అనుగుణంగా వ్యవహరించరు. తమ దోపిడీ ప్రయత్నాలు సాగిస్తూనే ఉంటారు. అందుకు కొత్త కొత్త మార్గాలు అన్వేషిస్తుంటారు. తమ వల్ల కలిగిన, కలుగుతున్న, కలగగల హానిని సదరు ప్రజలు గ్రహించినట్టు, దానిని ఎంతమాత్రం ఆమోదించటం లేదన్నట్టు తెలిసి కూడా తమ ప్రయత్నాలు ఆపరు. చంద్రబాబు విషయమే చూద్దాం.

ఆయన ఉమ్మడి రాష్ట్రాన్ని పాలించినపుడు, తర్వాత విభజన సమయంలో ఏమేమి చేశారన్న చరిత్ర అందరికీ తెలిసిందే గనుక ఇక్కడ గుర్తుచేయనక్కరలేదు. కాని విభజన చట్టంలో ఉన్న ప్రకారం తెలంగాణకు రావలసిన వాటికి, తర్వాత తను ఐదేండ్ల పాటు ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అనేక సమస్యలు సృష్టించారు. వాటిలో అనేకం ఈ పదకొండేండ్లు గడిచిన తర్వాత కూడా మిగిలే ఉండటాన్ని బట్టి ఆయన స్వభావం ఏమిటో గ్రహించవచ్చు.

అదంతా చాలదన్నట్టు, ఏపీలో మళ్లీ అధికారానికి వచ్చినాక గత ఏడాదిగా కూడా తెలంగాణకు నష్టం కలిగించి తాము లాభపడేందుకు కొత్త విధాలుగా ప్రయత్నిస్తున్నారు. అందుకు సరికొత్త ఉదాహరణ బనకచర్ల.

తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం కొనసాగుతుండి ఉంటే బనకచర్ల ప్రతిపాదన చేసేందుకైనా చంద్రబాబు సాహసించేవారా? ఆ ప్రతిపాదన వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఎంతటిదో ఆయనకు తెలియనిది కాదు. అయినప్పటికీ ఏ నష్టమూ లేదని నమ్మబలుకుతూ ఆ ప్రతిపాదనను ముందుకు తోసే ప్రయత్నం చేస్తున్నారంటే అందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి, పైన అనుకున్నట్టు తెలంగాణలో కేసీఆర్ అధికారంలో లేకపోవటం. రెండు, తన మద్దతుపై ఆధారపడిన కేంద్ర ప్రభుత్వం. మూడు, తనకు సహచరుడైన రేవంత్ రెడ్డి ఇక్కడ ముఖ్యమంత్రి కావటం. ఇవిగాక మరొక పరిస్థితి కూడా ఆయనకు కలసివస్తున్నట్టు తోస్తున్నది.

అది, కాంగ్రెస్ జాతీయ నాయకత్వానికి ఇటువంటి విషయాలపై శ్రద్ధ లేకపోవటం. తమ పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ఇటువంటి నష్టాలు జరిగితే ప్రజలలో అప్రతిష్ట పాలై తమ పార్టీకి కూడా నష్టం జరుగుతుంది. అటువంటప్పుడు తమ ముఖ్యమంత్రిని కట్టడిచేయాలి. కానీ, ఆ పనిచేయటం లేదు. తమకు కావలసిందల్లా ఇక్కడ అధికారంలో ఉండటం, తద్వారా పలురకాల లాభాలు పొందటం. రేవంత్ రెడ్డి మంత్రులకు, పార్టీ ముఖ్యులకు కూడా ఇదే పరమ లక్ష్యంగా మారినట్టు కనిపిస్తున్నది. ఇక్కడి పరిస్థితులను ఏఐసీసీ నాయకత్వానికి వివరించి జాగ్రత్తలు చెప్పవలసిన పార్టీ పరిశీలకురాలు ఒక అసమర్థ సజ్జనురాలి వలె రుజువు చేసుకుంటున్నారు.

ఇక్కడి మేధావులు అనబడే వారిలో పలువురు తమ తమ స్వీయ కారణాలతో మౌనదీక్షలు చేస్తున్నారు. చంద్రబాబును ఒక నెగెటివిస్ట్ సూక్ష్మబుద్ధిగా మనం అంగీకరించవలసి ఉంటుంది. పైన వివరించుకున్న పరిస్థితులను సాకల్యంగా సమీక్షించుకున్న ఆయన, తెలంగాణను తన వర్గపు నయాజాగీర్‌గా మార్చుకునేందుకు ఇదే సానుకూల సమయమన్న అంచనాకు వచ్చినట్టు స్పష్టమవుతున్నది. ఎప్పుడైనా ఇటువైపు ఉండే బలహీనతలు అటువైపు బలమవుతాయి.

కానీ, సరిగ్గా ఇక్కడనే చంద్రబాబు, ఆయన వర్గం, వారి మీడియా పెద్ద పొరపాటు చేసింది. కేసీఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం అధికారంలో లేకపోయినా ఏ మాత్రం చెక్కుచెదరని సజీవశక్తినీ, క్రియాశీలతనూ, అంతే ముఖ్యంగా తెలంగాణ ప్రజల చైతన్యాన్ని, పోరాట శక్తిని తప్పుగా అంచనా వేశారు.

ఉద్యమకాలంలో వేసిన తప్పుడు అంచనా వంటిదే ఇది కూడా. ఆ నాటి తప్పుడు అంచనా నుంచి చంద్రబాబు, ఆయన మీడియా ఎటువంటి పాఠాలు నేర్చుకోకపోవటం గమనించదగినది. బనకచర్ల అంశం ఉదాహరణకు పేర్కొంటున్నప్పటికీ అటువంటి అజెండాలు, రేవంత్ రెడ్డి మౌనం వహిస్తున్నవి, సహకరిస్తున్నవి ఇంకా ఉన్నాయి. ఆయన ఇంకా పాలించే మూడున్నరేండ్లలో మరిన్ని ముందుకు వస్తాయి. అందువల్ల తెలంగాణ ప్రజలు, యువకులు, ఇంకా మిగిలిన మేధావి వర్గాలు నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరం. అలా ఉన్నప్పుడు వారిని ఏ శక్తీ ఎదుర్కొనజాలదు.

## గొంతు నొప్పి, దగ్గు, గొంతులో గరగర సమస్యలకు..

## సహజసిద్ధమైన ఇంటి చిట్కాలు..!



గొంతు నొప్పి అనేది మనకు పలు కారణాల వల్ల వస్తుంది. సీజన్లు మారినప్పుడు లేదా వైరస్ ఇన్ఫెక్షన్ల కారణంగా, కఫం అధికంగా పేరుకుపోవడం, పడని ఆహారాలను తినడం వంటి కారణాల వల్ల గొంతు నొప్పి వస్తుంది. దీంతోపాటు గొంతులో గరగరగా, మంటగా కూడా ఉంటుంది. కొందరికి దగ్గు కూడా వస్తుంది. అయితే ఇలాంటి గొంతు సమస్యలు ఉంటే చాలా మంది టానిక్‌లను తెచ్చుకుని తాగుతారు లేదా మెడిసిన్‌ను వేసుకుంటారు. కానీ మన ఇంట్లో ఉండే పదార్థాలతోనే సహజసిద్ధంగా గొంతు సమస్యలను తగ్గించుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు ఉప్పు నీరు బాగా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో కాస్త ఉప్పు వేసి కలిపి ఆ నీళ్లను గొంతులో పోసుకుని పుక్కిట పట్టాలి. ఇలా చేస్తుంటే సత్వరమే నొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది.

### తేనె..

గొంతు నొప్పిని తగ్గించడంలో తేనె కూడా అద్భుతంగానే పనిచేస్తుంది. ఇందులో సహజసిద్ధమైన డిమల్సెంట్ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. గొంతు నొప్పి నుంచి ఉపశమనాన్ని అందిస్తాయి. తేనెలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి గొంతు సమస్యలను తగ్గిస్తాయి. తేనెను 1 లేదా 2 టీస్పూన్ల మోతాదులో రోజుకు 3 సార్లు సేవిస్తుండాలి. లేదా ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీస్పూన్ తేనెను కలిపి రోజుకు 3 సార్లు తాగాలి. అల్లం టీలోనూ తేనె కలిపి తాగితే ఉపయోగం ఉంటుంది. గొంతు సమస్యల నుంచి సత్వరమే ఉపశమనం లభిస్తుంది. అయితే ఏడాది కన్నా తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు తేనెను ఇవ్వకూడదు.

### హెర్బల్ టీలు..

గొంతు నొప్పి లేదా ఇతర గొంతు సమస్యలను తగ్గించేందుకు హెర్బల్ టీలు బాగా పనిచేస్తాయి. ఇవి గొంతులో ఉండే కఫాన్ని తొలగిస్తాయి. ఈ టీలలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ, యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఈ టీలను సేవించడం వల్ల నొప్పుల నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది. ఒక పాత్రలో నీటిని తీసుకుని అందులో కొన్ని అల్లం ముక్కలను వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె, నిమ్మరసం కలిపి తాగాలి. ఈ కషాయాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. దీంతో గొంతు సమస్యలు తగ్గుముఖం పడతాయి. గొంతు సమస్యలకు అతి మధురం కూడా చక్కగా పనిచేస్తుంది. చిన్న అతి మధురం వేరు ముక్కను నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగుతున్నా కూడా గొంతులో నొప్పి, మంట తగ్గిపోతాయి. ముక్కు దిబ్బడ నుంచి సైతం ఉపశమనం లభిస్తుంది.

### పుదీనా ఆకులు..

పుదీనా ఆకులను నీటిలో వేసి మరిగించాలి. అనంతరం వచ్చే నీటిని వడకట్టి తాగాలి. పుదీనా ఆకుల్లో ఉండే యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ గుణాలు గొంతు నొప్పి, మంట, దగ్గు వంటి సమస్యలను తగ్గిస్తాయి. పాలలో పసుపు కలిపి తాగుతున్నా కూడా ఈ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. ఈ మిశ్రమాన్ని రోజుకు 2 సార్లు తాగాల్సి ఉంటుంది. మెంతులను నీటిలో వేసి మరిగించి అనంతరం వచ్చే నీళ్లను వడకట్టి అందులో కాస్త తేనె కలిపి తాగుతుండాలి. రోజుకు దీన్ని 3 సార్ల వరకు తాగవచ్చు. గొంతు సమస్యలను తగ్గించడంలో యాపిల్ సైడర్ వెనిగర్ కూడా పనిచేస్తుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో 1 టీస్పూన్ యాపిల్ సైడర్ వెనిగర్‌ను కలిపి రోజుకు 2 సార్లు తాగుతుంటే ఫలితం ఉంటుంది. ఇలా ఈ సహజసిద్ధమైన చిట్కాలను ఉపయోగించి గొంతు నొప్పి, ఇతర గొంతు సమస్యలకు చెక్ పెట్టవచ్చు.

## డయేరియాకు నెలవు.. వర్ష రుతువు



రుతువుల్లో మార్పులతో కొన్ని ఆరోగ్య సమస్యలు కూడా వస్తుంటాయి. వానకాలంలో కలుషితమైన నీళ్లు, ఆహారం కారణంగా డయేరియా, కలరా లాంటి వ్యాధులు వ్యాపిస్తుంటాయి. పరిశుభ్రత పాటిస్తుండటం, జీవన ప్రమాణాలు పెరగడంతో కలరా అంతగా ప్రబలడం లేదు. దీనికి భిన్నంగా డయేరియా మాత్రం ఏడాదంతా ప్రబలే అవకాశం ఉన్నా, వర్ష రుతువులో దీని ప్రభావం ఎక్కువగా ఉంటుంది. వానకాలంలో పరిసరాల్లో నీళ్లు నిల్వడం వల్ల ఇన్ఫెక్షన్లు కలిగించే సూక్ష్మక్రిముల పెరుగుదలకు తగిన పరిస్థితులు ఏర్పడతాయి. ఈ సీజన్‌లో కలుషితమైన నీళ్లు, అపరిశుభ్రమైన ఆహారం కారణంగానే డయేరియా అధికంగా వస్తుంది. దీని బారినపడితే రోజుకు మూడు నాలుగుసార్లకంటే ఎక్కువగా మల విసర్జనకు వెళ్లడం, నీళ్ల విరేచనాలు వంటి సమస్యలు తలెత్తుతాయి. కొన్నిసార్లు డయేరియా రెండు వారాల వరకు పీడిస్తుంది. దీన్ని అక్యూట్ డయేరియా అంటారు. 15 రోజుల కంటే ఎక్కువగా ఉంటే దాన్ని క్రానిక్ (దీర్ఘకాలిక) డయేరియా అని పిలుస్తారు. దీన్ని శరీరంలో మరిన్ని లోలోపలి సమస్యలకు సంకేతంగా భావించాలి. డయేరియా ఇన్ఫెక్షన్, ఇన్‌ఫ్లమేటరీ అని రెండు రకాలు. వైరస్, ప్రొటోజోవా లాంటి సూక్ష్మజీవుల వల్ల ఇన్ఫెక్షన్ డయేరియా బ్యాక్టీరియా కలుగుతుంది. పొట్టలో ఇన్‌ఫ్లమేషన్ వల్ల, కొన్నిసార్లు ఇన్‌ఫ్లమేటరీ బోవెల్ డిసీజ్ లాంటి దీర్ఘకాలిక పేగు సంబంధ వ్యాధుల వల్ల ఇన్‌ఫ్లమేటరీ డయేరియా కలుగుతుంది.

### ఎవరికి ముప్పు?

డయేరియా అన్ని వయసుల వారికి వస్తుంది. అయితే, పదేళ్లలోపు పిల్లలు, యాభై ఏళ్లు దాటిన పెద్దల్లో తీవ్రత, ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయి. దీర్ఘకాలికంగా మధుమేహంతో బాధపడుతున్న వాళ్లు, హెచ్ఐవీ, గుండెజబ్బులు, స్టెరాయిడ్స్ లాంటి ఇమ్యునో సప్రెసివ్ మందులు వాడుతున్న వాళ్లు తీవ్రమైన డయేరియా బారినపడే ప్రమాదం ఉంది. ఇలాంటి వాళ్లలో ఓ మోస్తరు డయేరియా వచ్చినా డీహైడ్రేషన్, జబ్బు పడటం లాంటివి తొందరగా జరిగిపోతుంటాయి. వీరికి సత్వర వైద్య సహాయం అవసరం.

### నివారణ ఇలా..

ఇల్లు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, తినే తిండి, తాగే నీళ్ల పట్ల జాగ్రత్తగా ఉండటం వానకాలంలో డయేరియా నివారణకు మేలైన మార్గాలు. ఇంకొన్ని చిట్కాలు కూడా అనుసరించాలి.

బయటి తిండికి, ముఖ్యంగా ఎక్కువ సమయం పాటు నిల్వ ఉంచిన ఆహారానికి దూరంగా ఉండాలి.

కాచిన నీళ్లు, ఫిల్టర్ చేసిన నీళ్లు మాత్రమే తాగాలి.

చల్లటి, నిల్వ ఆహారాల కంటే వేడిగా, తాజాగా ఉన్నవి ఎంచుకోవాలి.

పానీపూరీ లాంటి వీధితిండ్లు అసలే తినకూడదు.

వ్యక్తిగత శుభ్రత, వంటగది పరిశుభ్రత చాలా ముఖ్యం.

చికిత్స పద్ధతులు

డయేరియా చాలావరకు కొన్ని రోజుల్లోనే తగ్గిపోతుంది. చికిత్సలో శరీరాన్ని తగినంత హైడ్రేటెడ్‌గా ఉండేలా చూసుకోవడమే ప్రధాన అంశం. ఓఆర్ఎస్, బటర్‌మిల్క్, ఇతర ఫ్లూయిడ్లను తీసుకుంటే డీహైడ్రేషన్ సమస్య తగ్గుతుంది. త్వరగా కోలుకుంటారు. డయేరియా ఉన్నప్పుడు ఫైబర్, కొవ్వులు ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తినకపోవడం మంచిది. మామూలు డయేరియాకు అయితే రక్త పరీక్ష, మల పరీక్షల అవసరం ఉండదు. కానీ తీవ్రమైన డయేరియా, ఇతర సమస్యలు ఉన్నప్పుడు ఈ పరీక్షలు అవసరం కావచ్చు.

డాక్టర్ దగ్గరికి ఎప్పుడు?

తీవ్రమైన కడుపునొప్పి

విపరీతమైన జ్వరం

మలం జిగురుగా ఉండటం, రక్తం పడటం

దీర్ఘకాలికంగా వాంతులు

డయేరియా లక్షణాలు 3-4 రోజులైనా తగ్గకుంటే వైద్యుణ్ని సంప్రదించాలి.

## బీట్‌రూట్ ఉడికించినదా? పచ్చిదా?

## ఎలా తింటే.. ఆరోగ్యానికి మంచిదంటే..





దుంప కూరల్లో బీట్‌రూట్ ఒకటి. దీనిని రక్తహీనతతో బాధపడేవారు బీట్‌రూట్ ని తినడం వల్ల ప్రయోజనం పొందుతారు. ఈ బీట్‌రూట్‌ను తినే ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. అయితే బీట్ రూట్ ని ఎలా తినాలో తెలుసా..! ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ దేనిని తినడం వల్ల ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలున్నాయో తెలుసా? దీనిని తినే ముందు బీట్ రూట్ ఎలా తింటే ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకుందాం.. శరీరానికి అవసరమైన పోషకాలు ఇచ్చే కూరగాయలలో బీట్‌రూట్ ఒకటి. దీనిని కోసినప్పుడు ఎర్రగా ఉండి.. చూడటానికి ఆకర్షణీయంగా ఉంటుంది. అయితే దీనిని తినడానికి ఎవరు అంతగా ఇష్టపడరు. దీన్ని తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు చాలా ఉన్నాయి. ఫోలేట్, ఐరన్, పొటాషియం, విటమిన్ సి పుష్కలంగా ఉన్న దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. అయితే ఆరోగ్యానికి బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదో తెలుసా..

### ఉడికించిన బీట్‌రూట్ తింటే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌ను ఉడికించి తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. బీట్‌రూట్ ఉడికించినప్పుడు.. దాని ఫైబర్ మృదువుగా ఉంటుంది. అందువల్ల ఇది సులభంగా జీర్ణమవుతుంది. గుండె ఆరోగ్యం, ఆక్సిజన్, కండరాల పనితీరుకు మద్దతు ఇచ్చే పొటాషియం, ఐరెన్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు లభించేందుకు బీట్ రూట్ ని ఉడికించడం మంచిది. ఉడికించిన బీట్‌రూట్ తినడం వల్ల శరీరానికి అవసరమైన నైట్రేట్లు లభిస్తాయి. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. రక్త ప్రవాహాన్ని పెంచుతుంది.

### పచ్చి బీట్‌రూట్ తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు

బీట్‌రూట్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యానికి చాలా అవసరం. దీనిలోని ఫోలేట్ కణాల పెరుగుదలకు, గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌ను పచ్చిగా తినడం వల్ల దాని యాంటీఆక్సిడెంట్లు, బీటాలైన్‌ల కారణంగా వాపు తగ్గుతుంది.పచ్చి బీట్‌రూట్ చర్మ ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

### ఉడికించిన బీట్‌రూట్, పచ్చి బీట్‌రూట్: ఆరోగ్యానికి ఏది మంచిది?

ఉడికించిన బీట్‌రూట్ లేదా పచ్చి బీట్‌రూట్ ఏది మంచిదనే సందేహం ఉంటే.. పచ్చి బీట్‌రూట్ శరీరానికి విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లతో సహా మరిన్ని పోషకాలను అందిస్తుంది. ఉడికించిన బీట్‌రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఆరోగ్యానికి మంచిదని నిపుణులు అంటున్నారు.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY

గురువారం 20 - 11 - 2025

# క్లౌడ్‌ఫ్లేర్ సర్వర్ డౌన్.. మళ్లీ మొరాయించిన ఎలాన్ మస్క్ 'ఎక్స్'..!



ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) మళ్లీ మొరాయిస్తున్నది. సాయంత్రం 5గంటల భారత్‌లో 'ఎక్స్' పని చేయడం లేదు. డిజిటల్ ప్లాట్‌ఫాట్స్ ట్రాకర్ వెబ్‌సైట్ అయిన డౌన్‌డెటెక్టర్‌లో వేలాది మంది వినియోగదారులు ఫిర్యాదు చేశారు. ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ (ట్విట్టర్) మళ్లీ మొరాయిస్తున్నది. సాయంత్రం 5గంటల భారత్‌లో 'ఎక్స్' పని చేయడం లేదు. డిజిటల్ ప్లాట్‌ఫాట్స్ ట్రాకర్ వెబ్‌సైట్ అయిన డౌన్‌డెటెక్టర్‌లో వేలాది మంది వినియోగదారులు ఫిర్యాదు చేశారు. తమ అకౌంట్స్‌ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ రిపోర్ట్ చేశారు. 'ఎక్స్' యాప్‌తో పాటు వెబ్‌సైట్‌లో లాగిన్ చేయలేకపోతున్నామని పేర్కొన్నారు. పలువురు ఇంటర్నల్ సర్వర్ ఎర్రర్ సందేశం వస్తున్నట్లుగా తెలిపారు. భారత్‌తో పాటు అమెరికాలోనూ 'ఎక్స్'ని యాక్సెస్ చేయలేకపోతున్నామంటూ యూజర్లు పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా చాలాచోట్ల ఎక్స్ పని చేయడం లేదని సమాచారం. అయితే, ఎక్స్ పని చేయకపోవడానికి క్లౌడ్‌ఫ్లేర్‌లోని సాంకేతిక సమస్య కారణంగా సమాచారం.అయితే, దీనిపై ఇప్పటి వరకు 'ఎక్స్' ఎలాంటి ప్రకటన జారీ చేయలేదు. పలువురు యూజర్లు ఇతర సోషల్ మీడియా వేదికగా ఎక్స్‌తో పాటు పలువురు వెబ్‌సైట్స్ సైతం పని చేయడం లేదని పేర్కొన్నారు. క్లౌడ్‌ఫ్లేర్‌లోని హోస్ట్ సర్వర్ డౌన్ అయ్యిందని ఓ యూజర్ తెలిపాడు. అదే సమయంలో వేలాది మంది డౌన్ డిటెక్టర్‌లోనూ సమస్యలను ఎదుర్కొంటున్నట్లుగా తెలిపారు. ఈ సాంకేతిక లోపం ప్రపంచవ్యాప్తంగా భారీగా కనిపిస్తున్నది. ఎక్స్ మొబైల్ యాప్ నుంచి 61 శాతం మంది ఫిర్యాదు చేయగా.. వెబ్‌సైట్ పని చేయడం లేదని 28శాతం, సర్వర్ కనెక్షన్ లోపాలు తలెత్తినట్లుగా 11శాతంగా మంది ఫిర్యాదు చేసినట్లుగా డేటా పేర్కొంది. అయితే, దీనిపై క్లౌడ్‌ఫ్లేర్ స్పందించింది. క్లౌడ్‌ఫ్లేర్ సిస్టమ్స్‌లో సాంకేతిక సమస్య తలెత్తిందని.. సమస్యను గురించి వేగంగా పరిష్కరిస్తామని పేర్కొంది. అయితే, గత కొంతకాలంగా ఎక్స్ మొరాయిస్తూ వస్తున్నది. తరుచూ సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. దాంతో యూజర్లు ఇబ్బందిపడుతున్నారు.

# ఆరు రోజుల తర్వాత.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..!



దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరు రోజుల లాభాల తర్వాత నష్టాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అమ్మకాలతో అస్థిరతకు గురయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం 85,042.37 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు ఆరు రోజుల లాభాల తర్వాత నష్టాల్లో ముగిశాయి. గ్లోబల్ మార్కెట్‌లో ప్రతికూల పవనాలతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అమ్మకాలతో అస్థిరతకు గురయ్యాయి. దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం 85,042.37 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో మొదలయ్యాయి. ఇంట్రాడేలో 85,042.41పాయింట్ల వద్ద గరిష్టాన్ని తాకిన సెన్సెక్స్.. 84,558.36 పాయింట్ల కనిష్టానికి చేరుకుంది. చివరకు 277.93 పాయింట్ల నష్టంతో 84,673.02 వద్ద స్థిరపడింది.నిఫ్టీ సైతం 103.40 పాయింట్లు తగ్గి 25,910.05 వద్ద ముగిసింది. నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్ ఒకశాతం తగ్గింది. అయితే, నిఫ్టీ మిడ్‌క్యాప్ 61,220.25 పాయింట్ల సరికొత్త రికార్డు గరిష్ట స్థాయిని తాకిన తర్వాత 0.6 శాతం దిగువన ముగిసింది. నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ ఇంట్రాడేలో 59,103.65 తాజా గరిష్ట స్థాయిని తాకిన తర్వాత స్వల్ప నష్టాలతో ముగిసింది. అన్ని రంగాల సూచీలు నష్టాల్లో ముగిశాయి. ఐటీ, మెటల్, రియాల్టీ ఒక్కొక్కటి ఒకశాతం తగ్గాయి. నిఫ్టీలో భారతీ ఎయిర్‌టెల్, యాక్సిస్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, బజాజ్ ఆటో, ఏషియన్ పెయింట్స్ ప్రధాన లాభాలను ఆర్జించాయి. టెక్ మహీంద్రా, టాటా కన్స్యూమర్, జియో ఫైనాన్షియల్, ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, బజాజ్ ఫిన్‌సర్వ్ నష్టపోయాయి.

# ఇంకా ప్రజల వద్ద రూ.6,181 కోట్ల రూ.2వేల నోట్లు: రిజర్వ్ బ్యాంక్



రూ.2000 నోట్లపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్?బీఐ) కీలక ప్రకటన చేసింది. రూ.2 వేల నోట్లు పూర్తిస్థాయిలో మాకు చేరలేదని చెప్పింది. ప్రజల వద్ద ఇంకా రూ.6,181 కోట్ల విలువైన రూ.2000 నోట్లు ఉన్నాయని పేర్కొంది. 2023 మే 19 నాటికి చలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.26 శాతం తిరిగి వచ్చాయని ప్రకటించింది. రూ. 2000 నోట్లను ఎంపిక చేసిన పోస్టాఫీసుల్లో మార్చుకోవచ్చని అవకాశం కల్పించింది ఆర్?బీఐ. రూ.2 వేల నోట్లను 2023 మే 19 న ఆర్?బీఐ రద్దు చేసింది.2023 అక్టోబర్ 7వ తేదీ వరకు బ్యాంకులో మార్చుకోడానికి, డిపాజిట్ చేయడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది. 2023 అక్టోబర్ 9 నుంచి ఆర్?బీఐ ఇష్యూ కార్యాలయాల్లో రూ.2000 వేల నోట్లను మార్చుకోడానికి అవకాశం కల్పించింది. వీటిని వ్యక్తుల, సంస్థల పేరుతో నేరుగా ఖాతాల్లో డిపాజిట్ చేసుకోవడానికి అవకాశం ఇచ్చింది. ఆ తర్వాత ఇండియాలో ఉన్న పోస్టాఫీసుల నుంచి నోట్లను ఆర్?బీఐకి పంపించే వారి ఖాతాల్లో నగదు క్రెడిట్ అయ్యే అవకాశం కల్పించింది.

# హోండా హార్నెట్ రీకాల్



హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాకు చెందిన సీబీ1000 హార్నెట్ ఎస్‌పీ మోటర్‌సైకిల్‌ను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ బైకులో విడిభాగాల్లో సమస్య తలెత్తడంతో వెనక్కి పిలిపిస్తున్నట్టు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాకు చెందిన సీబీ1000 హార్నెట్ ఎస్‌పీ మోటర్‌సైకిల్‌ను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. ఈ బైకులో విడిభాగాల్లో సమస్య తలెత్తడంతో వెనక్కి పిలిపిస్తున్నట్టు సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది.ప్రస్తుత సంవత్సరంలో తయారైన బైకులను మాత్రమే వెనక్కి పిలిపించి, సమస్య తలెత్తిన విడిభాగాలను తిరిగి ఉచితంగా బిగించి ఇవ్వనున్నట్టు ఒక ప్రకటనలో వెల్లడించింది.

# డీప్‌ఫేక్, ఏఐ-జనరేటెడ్ కంటెంట్‌ను ట్రేస్ చేయడమే లక్ష్యంగా- ఐటీ రూల్స్‌లో మార్పులు!




జనరేటివ్ ఏఐ, డీప్‌ఫేక్ టెక్నాలజీల దుర్వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అక్టోబర్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (మధ్యంతర మార్గదర్శకాలు, డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్, 2021కి పలు సవరణలు ప్రతిపాదిస్తూ, ఓ ముసాయిదాను విడుదల చేసింది.దీని ప్రకారం, సోషల్ మీడియా వేదికల్లో కృత్రిమంగా రూపొందిన కంటెంట్‌ను స్పష్టంగా లేబులింగ్ చేయాల్సి ఉంటుంది. సింపుల్?గా చెప్పాలంటే, కృత్రిమమేధ (ఏఐ) ద్వారా తయారు చేసిన కంటెంట్, డీప్‌ఫేక్ కంటెంట్ అని సదరు వీడియోలేదాఆడియో గురించిస్పష్టంగాచెప్పాల్సి ఉంటుంది. ఇందుకోసం సోషల్‌మీడియాప్లాట్‌ఫార మ్స్ఇం టర్‌మీడియ రీస్(ఎస్ఎస్ఎంఐ) తప్పనిసరిగాలేబులిం గ్, మెటాడేటా ట్యాగింగ్, విజిబిలిటీ ప్రమాణాలను పాటించాల్సి ఉంటుంది.వీడియో అయితే కనిపించే విధంగా, ఆడియో అయితే వినిపించే విధంగా ఏఐ, డీప్‌ఫేక్ కంటెంట్ అని స్పష్టంగా లేబుల్‌చేయవలసిఉంటుం ది.భార త్‌లో5 మిలియన్లకు పైగా నమోదిత యి.వీటిలోఫేస్‌బుక్, యూట్యూ బ్, స్నాప్ మొదలైన ప్లాట్ ఫారమ్స్‌లు 2021 ఐటీ నిబంధనల ప్రకారంఅదనపుసమ్మతికి బాధ్యతవహి ంచాల్సిఉంటుంది.లేబులింగ్ఎలాఉండాల ంటేప్రతిపాదిత ఐటీ నియమం 3(3) ప్రకారం, కృత్రిమంగా (సింథటిక్) తయారు చేసిన కంటెంట్‌ను సృష్టించడానికి వీలు కల్పించే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు కొన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలి. అవి ఏమిటంటే, ఏఐ, డీప్‌ఫేక్ కంటెంట్‌కు కచ్చితంగా 'శాశ్వతమైన ప్రత్యేక మెటాడేటా లేదా ఐడెంటిఫైయర్'తో లేబులింగ్ పొందు పరిచేలా చూసుకోవాలి. పైగా ఆ ఐడెంటిఫైయర్ స్పష్టంగా కనిపించేలా లేదా వినగలిగేలా ఉండాలి.ముఖ్యంగా "విజువల్ డిస్‌ప్లే (వీడియో లేదా ఇమేజ్) అయితే దాని ఉపరితల వైశాల్యంలో కనీసం 10 శాతం ఐడెంటిఫైయర్ కనిపించాలి. ఒకవేళ అది ఆడియో అయితే దాని మొత్తం వ్యవధిలో కనీసం 10 శాతాన్ని కవర్ చేసేలా ఉండాలి. అంతేకాదు మెటా డేటా లేదా ఐడెంటిఫైయర్‌ను మార్చకూడదు. సప్రెస్ చేయడం (అణచివేయడం), తీసివేయడం లాంటివి చేయకూడదు" అని ముసాయిదా నియమాలు స్పష్టం చేస్తున్నాయి.మరోవైపు సింథటిక్ కంటెంట్ సృష్టించడానికి లేదా సవరించడానికి వీలు కల్పించే సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు- అప్‌లోడ్ చేసిన కంటెంట్ ఏఐ ద్వారా సృష్టించబడిందని ధ్రువీకరించడానీ, ప్రకటించడానికి తగి సాంకేతిక మార్పులు, చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది అని ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ పేర్కొంది.తప్పుడు సమాచారం అరికట్టడమే లక్ష్యం!ఏఐ, డీప్‌ఫేక్ ద్వారా నిడిచే తప్పుడు సమాచారాన్ని అయితే దాని ఉపరితల వైశాల్యంలో కనీసం 10 శాతం అరికట్టడం, ప్రజలను వంచనకు గురికాకుండా తప్పించడం, ఎన్నికల ఫలితాలను తారుమారు చేసే పరిస్థితులను నివారించడమే లక్ష్యంగా ఈ తాజా ప్రతిపాదనలు చేసినట్లు ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ తెలిపింది. ఓపెన్‌గా, సురక్షితమైన, విశ్వసనీయమైన, జవాబుదారీ ఇంటర్నెట్‌ను నిర్వహించడానికి ఈ చర్యలు తప్పనిసరి అని పేర్కొంది. అంతేకాదు, ఈ ముసాయిదాపై స్టేక్‌హోల్డర్స్ తమ అభిప్రాయాన్ని 2025 నవంబర్ 6 లోపు తెలియజేయాలని సూచించింది. ఇందుకోసం

# ఇకపై ఆధార్ సెంటర్లకు వెళ్లక్కర్లేదు! మొబైల్‌లోనే పేరు, అడ్రస్, నంబర్ మార్పులు చేర్పులు!!




ఆధార్ కార్డ్ యూజర్లు అందరికీ గుడ్ న్యూస్?. త్వరలోనే ఏఐ, ఫేస్ ఐడీ ఫీచర్లతో కొత్త 'ఈ-ఆధార్ యాప్'ను లాంఛ్ చేసేందుకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (యూఐడీఏఐ) సిద్ధమవుతోంది. ఇది కనుక అందుబాటులోకి వస్తే మీ మొబైల్‌లోనే మీరు పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్ అప్డేట్ చేసుకోవడానికి వీలవుతుంది.ప్రస్తుతం ఎవరైనా తమ ఆధార్ వివరాలను అప్డేట్ చేయాలంటే, కచ్చితంగా ఆధార్ నమోదు కేంద్రాలకు 0వ్యక్తిగతంగా వెళ్లాల్సి వస్తోంది. దీని వల్ల చాలా సమయం, డబ్బు వృథా అవుతోంది. చిన్న అప్డేట్ చేయాలన్నా ఆధార్ సెంటర్ల వద్ద క్యూలో నిలబడాల్సి వస్తోంది. ఉద్యోగులు అయితే ఒక రోజు సెలవు పెట్టాల్సి వస్తోంది. మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో, ఇంటర్నెట్ అందుబాటులో లేని ప్రాంతాల్లోని ప్రజలైతే చాలా ఇబ్బందులు పడుతున్నారు. అందుకే ఈ సమస్యలకు చెక్ పెట్టేందుకు యూఐడీఏఐ సిద్ధమవుతోంది. సరికొత్త ఈ-ఆధార్ మొబైల్ యాప్‌ను అభివృద్ధి చేస్తోంది.బయోమెట్రిక్ డేటా మార్చుకోవచ్చాకొత్త యాప్ అందుబాటులోకి వచ్చినప్పటికీ, వేలిముద్రలు, ఐరిస్ స్కాన్ లాంటి బయోమెట్రిక్ డేటాలో మార్పులు చేయాలంటే, కచ్చితంగా వ్యక్తిగతంగా ఆధార్ సెంటర్లకు వెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం యూఐడీఏఐ 'బయోమెట్రిక్ అప్డేట్' గడువును 2025 నవంబర్ వరకు పొడిగించింది.ఇంతకీ ఇది సురక్షితమేనా?ఏఐ, ఫేస్ ఐడీ ఫీచర్లతో కొత్త 'ఈ-ఆధార్ యాప్'ను తీసుకువస్తున్నారు. కనుక ఆధార్ వివరాల అప్డేట్ ప్రక్రియ చాలా వేగవంతం అవుతుంది. పైగా ఇది సురక్షితంగా ఉంటుంది. ప్రస్తుతం ఆధార్ వివరాలు అప్డేట్ చేయాలంటే పాస్‌వర్డులు, ఓటీపీలు ఎంటర్ చేయాల్సి వస్తోంది. కానీ కొత్త యాప్ అందుబాటులోకి వస్తే ఫేస్ ఐడీతో నేరుగా లాగిన్ అవ్వవచ్చు. వివరాలు అప్డేట్ చేయవచ్చు. కనుక యూజర్ల వ్యక్తిగత వివరాల చోరీకి, మోసాలకు అవకాశం తగ్గుతుంది. ఆటోమేటిక్ వెరిఫికేషన్‌కొత్త యాప్ వచ్చిన తరువాత ఆటోమేటిక్?గా వెరిఫికేషన్ పూర్తి అయిపోతుంది. ఎలా అంటే యూజర్ తన ఆధార్ చిరునామా వివరాలు సమర్పిస్తే, ఆ వివరాలు సరైనవో, కావో క్రాస్-వెరిఫికేషన్ చేస్తుంది. ఇందుకోసం ప్రభుత్వ డేటా బేస్‌ను ఉపయోగిస్తుంది. అంటే మీ పాన్ డేటాబేస్, పాస్‌పోర్ట్ ఆఫీస్??, డ్రైవింగ్ లైసెన్స్ రిజిస్ట్రీ సహా ఇతర వివరాలను ఆటోమేటిక్?గా వెరిఫై చేస్తుంది. దీనితో పాటు మీ చిరునామా నిర్ధరణ చేయడానికి, మీ విద్యుత్ బిల్లులు వంటి వాటిని కూడా తనిఖీ చేస్తుంది.ఈ కొత్త యాప్ అవసరమాభారతదేశంలో 130 కోట్లకు పైగా ఆధార్ కార్డు హోల్డర్లు ఉన్నారు. వీరిలో చాలా మంది మారుమూల ప్రాంతాల్లో, ఇంటర్నెట్ అందుబాటులో లేని స్థితిలో ఉన్నారు. చాలా మందికి డిజిటల్ అక్షరాస్యత, ప్రయాణ సౌకర్యాల లేమి లాంటి సమస్యలు ఉన్నాయి. ఉద్యోగులకు సరైన సమయానికి సెలవులు దొరకని పరిస్థితి- ఇలాంటి చాలా సమస్యలు ఉన్నాయి. అందువల్ల కొత్త ఈ-ఆధార్ యాప్ తీసుకువస్తే, వీళ్లతోపాటు అందరికీ కచ్చితంగా చాలా సౌకర్యవంతంగా ఉంటుంది. ఆధార్‌ను చాలా సులువుగా అప్డేట్ చేసుకోవడానికి వీలవుతుంది. అందుకే ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వశాఖ, యూఐడీఏఐ కొత్త ఈ-ఆధార్ మొబైల్ యాప్ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నాయి.

# పర్సనల్ లోన్ కొత్త స్కీమ్- వడ్డీ 90పైసలు, రూ.50లక్షల బీమా- అర్హులు ఎవరంటే




దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ బ్యాంక్ అయిన ఎస్?బీఐ 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'స్పెషల్ పర్సనల్ లోన్ స్కీమ్'ను ప్రవేశపెట్టింది. ఎస్?బీఐలో శాలరీ అకౌంట్స్ ఉన్న అగ్నివీరుల కోసమే ఈ ప్రత్యేక పథకాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఈ స్కీమ్ ద్వారా అగ్నివీరులకు ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.4 లక్షల వరకు రుణాలు ఇస్తుంది. పైగా ప్రాసెసింగ్ ఫీజులను పూర్తిగా మాఫీ చేస్తుంది. ఇక రీపేమెంట్ వ్యవధి- 'అగ్నిపత్ రిక్రూట్‌మెం ట్‌ప్రోగ్రామ్' వ్యవ ధితో సమానంగా ఉంటుంది.తక్కువ వడ్డీ రేటుకే రుణాలుఎస్?బీఐ ఈ పథకం కింద 2025 సెప్టెంబర్ 30 వరకు అగ్నివీరులకు కేవలం 10.50 శాతం ఫ్లాట్ వడ్డీ రేటుకే వ్యక్తిగతరుణాలు అందించ నుంది. ఎస్?బీఐఈ స్కీమ్‌ను తన 'డిఫెన్స్ శాలరీప్యాకేజ్ 'ఆధారంగా అందిస్తో ంది.దీనిద్వారా' డిఫెన్స్ పర్సన ల్'కు జీరో బ్యాలెన్స్ ఖాతాలు, ఉచిత అంతర్జాతీయ గోల్డ్ డెబిట్ కార్డులు, దేశవ్యాప్తంగా ఎస్?బీఐ ఏటీఎంలలో అపరిమిత ఉచిత ఏటీఎం లావాదేవీలు, డెబిట్ కార్డుల వార్షిక నిర్వహణ ఛార్జీల మాఫీ అందిస్తోంది. వీటితో పాటు రూ.50 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా, రూ.1 కోటి విమాన ప్రమాద బీమా, రూ.50 లక్షల వరకు శాశ్వత వైకల్య కవరేజ్ మొదలైన ప్రయోజనాలను అందిస్తోంది.మన దేశంలోని అతిపెద్ద బ్యాంక్ అయిన ఎస్?బీఐకు- 2025 జూన్ నాటికి రూ.54.73 లక్షల కోట్ల డిపాజిట్ బేస్ ఉంది. అలాగే రూ.42.54 లక్షల కోట్ల అడ్వాన్స్‌లు ఉన్నాయి. భారత్‌లో దీనికి ఏకంగా 22,980 శాఖలు (బ్రాంచ్?లు), 62,200 ఏటీఎంలు/ ఏడీడబ్ల్యూఎంలు, 76,800 కంటే ఎక్కువ బీసీ అవుట్‌లెట్‌లు ఉన్నాయి.అగ్నిపథ్ రిక్రూట్‌మెంట్ ఇలా!ప్రభుత్వం 2022 జూన్ 15న అగ్నిపథకాన్ని ప్రారంభించింది. దీని ద్వారా పురుష, స్త్రీ అభ్యర్థులను అగ్నివీరులుగా నియమిం చుకోవచ్చు. వీరు నాలుగేళ్లపాటు సైన్యంలో సేవలు అందిస్తారు. 17.5 నుంచి 21 ఏళ్ల మధ్య వయస్సున్న యువతీయువకులు అగ్నివీర్ ఎంపిక కోసం దరఖాస్తు చేసుకోవచ్చు.అగ్నివీరులుగా ఎంపికైన వారికి మొదటి సంవత్సరం ప్రతి నెలా రూ.30,000, రెండో ఏడాది రూ.33,000, మూడో సంవత్సరం రూ.36,500, నాలుగో ఏట రూ.40,000 చెల్లిస్తారు. ప్రతి నెలా అందుకునే మొత్తంలో 30 శాతం కార్పస్ ఫండ్‌కి జమ చేస్తారు. నాలుగేళ్ల వ్యవధికి గానూ సేవానిధిలో రూ.5.02 లక్షలు అగ్నివీరుని నుంచి పోగవుతుంది. అంతే మొత్తాన్ని ప్రభుత్వమూ జమ చేస్తుంది. రెండూ కలిసి రూ.10.04 లక్షలవుతాయి. దీనికి వడ్డీ జతచేసి అగ్నివీరునికి అందిస్తారు. అయితే వీరికి పింఛను, గ్రాట్యుటీ వర్తించవు. ఎక్స్ సర్వీస్‌మెన్‌గానూ పరిగణించరు. కరవు భత్యం, మిలటరీ సర్వీస్ పే (ఎంఎస్‌పీ), పీఎఫ్ కూడా ఉండవు

# పోస్టాఫీస్ సూపర్ స్కీమ్ - రోజుకు రూ.50తో చేతికి రూ.30 లక్షల పైనే - లోన్ సౌకర్యం కూడా!

ప్రస్తుత కాలంలో చాలా మంది పొదుపు వైపు అడుగులు వేస్తున్నారు. భవిష్యత్తులో ఏం జరుగుతుందో తెలియదు కాబట్టి కుటుంబ సభ్యుల కోసం తమకు తోచినంత డబ్బును ఆదా చేస్తున్నారు. అందుకే పలు పథకాల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఇంట్రస్ట్ చూపిస్తున్నారు. అయితే చాలా మంది డబ్బును ఇన్వెస్ట్ చేయడానికి పోస్ట్ ఆఫీసులను సంప్రదిస్తుంటారు. లాభాలు తక్కువగా ఉన్నా సరే, పొదుపు చేయడానికే ఆసక్తి చూపిస్తారు. ఎందుకంటే గోల్డ్, మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్ చేయడం వంటివి కొంచెం రిస్క్‌తో కూడుకున్నవి. ఈ క్రమంలోనే పోస్టాఫీసు వైపు మొగ్గు చూపుతారు. మరి మీరు కూడా తపాలా శాఖలో పొదుపు చేద్దామనుకుంటున్నారా అది కూడా చిన్న మొత్తాల్లో పెట్టుబడి పెట్టాలనుకుంటున్నారా అయితే మీకోసం అద్దిరిపోయే స్కీమ్ అందుబాటులో ఉంది. అదే "గ్రామ సురక్ష యోజన". దీనిలో పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ తరవాత లక్షల రూపాయలను పొందవచ్చు. మరి, ఈ పథకంలో ఎలా చేరాలి ఎవరు అర్హులు ఎంత పెట్టుబడి పెట్టాలి అనే వివరాలను తెలుసుకుందాం.ఏమిటీ **గ్రామ**




**సురక్ష యోజన స్కీమ్ :** గ్రామ సురక్ష యోజన పథకం అనేది "రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ స్కీమ్ ప్రోగ్రామ్‌లో ఓ భాగం. దేశంలోని గ్రామీణ ప్రాంత ప్రజల కోసం తపాలా శాఖ 1995లో ఈ స్కీమ్‌ను ప్రారంభించింది. ఇక ఇందులో పెట్టుబడి పెట్టాలనుకునే సంవత్సరాల వరకైతే రూ.1,411 ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. ప్రీమియం సకాలంలో చెల్లించకపోతే దానిని 30 రోజుల్లోపు డిపాజిట్ చేయవచ్చు.మీరు ఈ స్కీమ్‌లో ఎన్ని సంవత్సరాలు పొదుపు చేశారు అనే దాని బట్టి మీకు రాబడి వస్తుంది. 55 ఏళ్ల వరకు స్కీమ్‌లో పెట్టుబడి పెడితే మీకు రూ.31.60 లక్షలు తిరిగి వస్తుంది. అదే 58 ఏళ్లకు 33.40 లక్షలు, 60 ఏళ్ల వయస్సు వరకు పెట్టుబడి పెడితే రూ.34.60 లక్షలు మెచ్యూరిటీ సమయంలో వస్తాయి. గ్రామ సురక్ష యోజన స్కీమ్ కింద 80 ఏళ్లు నిండిన వ్యక్తికి ఈ మొత్తాన్ని అందిస్తారు. ఒకవేళ పాలసీదారుడు మరణిస్తే ఈ మొత్తాన్ని ఆ వ్యక్తి చట్టపరమైన వారసులకు లేదా నామినీకి అందిస్తారు. ఈ పాలసీ తీసుకున్న 3 సంవత్సరాల తరవాత పాలసీదారుడు స్వచ్ఛందంగా పథకాన్ని నిలిపేయవచ్చు. కానీ, దీనివల్ల ఎటువంటి ప్రయోజనం ఉండదు. అయితే, 5 సంవత్సరాల తర్వాత సరెండర్ చేస్తే బోనస్ వర్తిస్తుంది. పాలసీ తీసుకున్న 4 సంవత్సరాల తర్వాత లోన్ సౌకర్యం అందుబాటులో ఉంటుంది. ఇక ఈ పాలసీలో ముఖ్యమైనది తపాలా శాఖ అందించే బోనస్. తపాలా శాఖ ప్రకటించిన బోనస్‌లో ప్రతి రూ. 1,000కి సంవత్సరానికి రూ.60 లను బోనస్‌గా అందిస్తుంది.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
గురువారం 20 - 11 - 2025

## సరికొత్త స్క్రీన్ ప్లేతో రాజ్ తరుణ్ 'టార్టాయిస్'



రాజ్‌తరుణ్, అమృత చౌదరి జంటగా, అవసరాల శ్రీనివాస్, ధన్యా బాలకృష్ణ ప్రధాన పా?త్రల్లో 'టార్టాయిస్' అనే కొత్త సినిమా ఆరంభమైంది. రిత్విక్ కుమార్ దర్శకత్వంలో ప్రశ్విత ఎంటర్‌టైన్మెంట్, ఎస్‌కే గోల్డెన్ ఆర్ట్స్, చందమామ క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్‌పై శశిధర్ నల్ల, విజయ్ కుమార్, ఇమ్మడి సంతోష్, రామిశెట్టి రాంబాబు నిర్మిస్తున్నారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా సినిమా మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. రాజ్ తరుణ్ మాట్లాడుతూ%-% "టార్టాయిస్' చిత్రం చాలా కొత్తగా, వైవిధ్యంగా ఉంటుంది. నా కెరీర్‌కు కిక్ ఇచ్చే చిత్రం ఇది" అని తెలిపారు. "సరికొత్త స్క్రీన్ ప్లేతో సాగే థ్రిల్లర్ చిత్రం ఇది" అన్నారు రిత్విక్ కుమార్. "త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ఆరంభిస్తాం" అని శశిధర్ నల్ల, విజయ్ కుమార్, సంతోష్ ఇమ్మడి, రామిశెట్టి రాంబాబు పేర్కొన్నారు. ఈ చిత్రానికి చంద్రబోస్ లిరిక్స్ అందిస్తుండగా, అనూప్ రూబెన్స్ సంగీతం అందిస్తున్నారు.

## ఫస్ట్ టైం రవితేజకు జోడీగా ఆ స్టార్ హీరోయిన్

### అమ్మడి లక్ మాస్ రాజాకు కలిసొస్తుందా..!!

మాస్ మహారాజా రవితేజకు బ్యాడ్ లక్ వెంటాడుతుంది. వరుస గా సినిమాలు చేస్తున్నప్పటికీ అవి ప్రేక్షకులను మెప్పించలేకపోతున్నాయి. కొత్త కొత్త దర్శకులతో పని చేస్తున్నా కూడా ఒక్కటీ వర్కౌట్ కావడం లేదు.. అలాగే స్టార్ దర్శకులు కూడా రవితేజకు హిట్ ఇవ్వలేకపోయారు. మొన్నామధ్య హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ డిజాస్టర్ అయ్యింది. నిన్నటికి నిన్న మాసుజాతర అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చినా అది కూడా బాక్సాఫీస్ దగ్గర బోల్తా కొట్టింది. దాంతో రవితేజ ఫ్యాన్స్ నిరాశ వ్యక్తం చేస్తున్నారు. ఒక్క సినిమా ఒకే ఒక్క సినిమా పడితే రవితేజ తిరిగి ఫామ్ లోకి వస్తారని ఫ్యాన్స్ ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. ప్రస్తుతం రవితేజ మరో కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు.

భర్తమహాశయులకు విజ్ఞప్తి అనే ఇంట్రెస్టింగ్ టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు కిషోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా నుంచి ఇటీవలే ఓ గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈ సినిమాలో ఆషిక రంగనాథ్, డింపుల్ హయతి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇదిలా ఉంటే ఇప్పుడు మాస్ రాజా మరో సినిమాను లైనప్ చేశాడని తెలుస్తుంది. శివ నిర్వాణ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడని తెలుస్తుంది. ఇక ఈ సినిమాలో ఓ స్టార్ హీరోయిన్‌ను సెలక్ట్ చేశారని తెలుస్తుంది. ఇంతకూ ఆ హీరోయిన్ ఎవరో తెలుసా..? ఆమె ఎవరో కాదు స్టార్ హీరోయిన్ సమంత. గతంలో శివ నిర్వాణ దర్శకత్వంలో సమంత రెండు సినిమాలు చేసింది. ఒకటి నాగచైతన్య హీరోగా నటించిన మజిలీ. అలాగే విజయ్ దేవరకొండ హీరోగా నటించిన ఖుషి సినిమా. ఇక ఇప్పుడు మరోసారి శివ నిర్వాణ దర్శకత్వంలో సమంత నటిస్తుందని అంటున్నారు. ఈసారి రవితేజకు జోడీగా సామ్ నటిస్తుంది. మొదటిసారి సమంత రవితేజ కలిసి నటిస్తున్నారు. మరి సమంత అయినా రవితేజకు హిట్ ఇస్తుందేమో చూడాలి.






## పవర్‌ఫుల్ క్వీన్‌గా నయనతార!

లేడీ సూపర్‌స్టార్ నయనతార టాలీవుడ్‌లో మళ్లీ బిజీ అయింది. కొన్నాళ్ల పాటు తెలుగు తెరపై అంతగా కనిపించని నయన్..ఇప్పుడు వరుస సినిమాలతో దూసుకెళ్తుంది. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి సరసన 'మన శంకర్ వరప్రసాద్ గారు' చిత్రంలో నటిస్తోంది. దీంతో పాటు సీనియర్ హీరో నందమూరి బాలకృష్ణ కొత్త సినిమాలోనూ నయన్ హీరోయిన్‌గా నటించబోతోంది. గోపీచంద్ మలినేని దర్శకత్వంలో బాలయ్య ఓ సినిమా చేయబోతున్న సంగతి తెలిసిందే. ఇందులో బాలయ్యకు జోడీగా నయనతార నటించబోతున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. నేడు(నవంబర్ 18) నయనతార బర్త్‌డే. ఈ సందర్భంగా ఓ స్పెషల్ వీడియోని రిలీజ్ చేశారు మేకర్స్. ఇందులో నయనతార పవర్‌ఫుల్ మహారాణి పాత్రలో కనిపించబోతున్నట్లు నిర్మాణ సంస్థ వెల్లడించింది. 'సముద్రమంత ప్రశాంతతను, తుపాను అంత బీభత్సాన్ని తనలో మోసే రాణి మా సామ్రాజ్యంలోకి అడుగుపెట్టనుంది' అంటూ వీడియోతో ద్వారా చిత్ర యూనిట్ నయనతారకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపింది. కాగా, బాలయ్యతో నయనతార ఇప్పటికే మూడు సినిమాల్లో నటించింది. తొలుత సింహా చిత్రంలో వీరిద్దరు కలిసి నటించారు. ఆ తర్వాత 'జై సింహా', 'శ్రీరామరాజ్యం' చిత్రాల్లోనూ ఈ హిట్ జోడీ రిపీట్ అయింది. ఇప్పుడు నాలుగోసారి వెండితెరపై ఈ జంట అలరించబోతుంది. గతంలో మలినేని గోపిచంద్, బాలయ్య కాంబోలో వచ్చిన 'వీరసింహారెడ్డి' సూపర్ హిట్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మరోసారి ఈ కాంబో రిపీట్ కావడంతో ఈ చిత్రంపై ఆసక్తి నెలకొంది.



## ఒకే ఫ్రేమ్‌లో రుద్ర, మందాకిని, కుంభ..

## ట్రెండింగ్‌లో వారణాసి యాక్టర్ల సెల్ఫీ

తెలుగు ప్రేక్షకులతోపాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న మూవీ లవర్స్ ఎక్సయిటింగ్‌గా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ వారణాసి ఎస్ఎస్ రాజమౌళి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో మహేశ్ బాబు లీడ్ రోల్‌లో, బాలీవుడ్ భామ ప్రియాంకా చోప్రా ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. మాలీవుడ్ స్టార్ యాక్టర్ పృథ్వీరాజ్ సుకుమార్ కీ రోల్‌లో నటిస్తున్నాడు. ఈ ముగ్గురూ పలు అంతర్జాతీయ మీడియా సంస్థలతో చిట్‌చాట్ చేశారని తెలిసిందే. ఓ ఇంటర్వ్యూ పూర్తయిన తర్వాత ప్రియాంకా చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్, మహేశ్ బాబు సెల్ఫీ దిగారు. ఇందులో ప్రియాంకా చోప్రా మందాకిని పాత్రలో కనిపించనుంది. మహేశ్ బాబు రుద్రగా కనిపించనుండగా.. పృథ్వీరాజ్ సుకుమారన్ కుంభ రోల్‌లో నటిస్తున్నాడు. ప్రపంచమంతా చుట్టేయబోతున్న కథలోని ముఖాలు.. ముగ్గురి కలయికలో డిఫరెంట్ హిట్ ఉండబోతుందనే క్యాప్షన్‌తో మహేశ్ బాబు టీం పోస్ట్ చేసిన ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ ఈవెంట్‌లో లాంచ్ చేసిన టైటిల్ గ్లింప్స్‌లో మహేశ్ బాబు త్రిశూలాన్ని చేతపట్టుకుని ఎద్దు (నంది)పై స్వారీ చేస్తున్న విజువల్స్ నెట్టింటిని షేక్ చేస్తున్నాయి. ఫారెస్ట్ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రం రెండు పార్టులుగా రాబోతుంది. ఈ మూవీని 2027, 2029లలో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని ప్లాన్ చేస్తున్నట్టు వార్తలు వస్తుండగా జక్కన్న టీం నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

## బ్లాక్ బస్టర్ సినిమాలన్నీ వదులుకుంది.. ఇప్పుడు హిట్స్ లేక సతమతం

సినిమా ఇండస్ట్రీలో హిట్స్, ఫ్లాప్స్ అనేవి చాలా కామన్. హీరోలు, హీరోయిన్స్ చాలా మంది హిట్స్, ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేస్తూ దూసుకుపోతున్నారు. కొంతమంది మాత్రం ఫ్లాప్స్ వస్తే కనిపించకుండా పోతారు. ముఖ్యంగా హీరోయిన్స్.. సినిమాలు ఫ్లాప్ అయితే చాలు ఐరెన్ లెగ్ అని ట్యాగ్ వేసేస్తారు. సినిమా అవకాశాలు కూడా తగ్గిపోతాయి.. క్రమంగా ఇండస్ట్రీలో కనిపించకుండాపోతారు.. కానీ ఈ హీరోయిన్ రూటే సపరేట్.. 20ఏళ్లుగా ఒక్క హిట్ అందుకోలేకపోయింది.. ఇరవై ఏళ్లకు పైగా సినీ ఇండస్ట్రీలో ఉంది ఈ ముద్దుగుమ్మ. అలాగే ఇరవై ఏళ్లుగా హిట్స్ మాత్రం అందుకోలేకపోయింది. కానీ ఆమె క్రేజ్ మాత్రం ఎక్కడ తగ్గలేదు. అందంలో అప్సరస.. గ్లామర్ డోస్ కూడా ఎక్కువే.. కానీ అదృష్టం మాత్రం దక్కలేదు ఈ చిన్నదానికి.. ఇంతకూ ఆమె ఎవరంటే..! బాలీవుడ్ ముద్దుగుమ్మ చిత్రాంగదా సింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. చిత్రాంగదా రాజస్థాన్‌లోని జోధ్‌పూర్‌లో జన్మించి, అక్కడే పెరిగింది. బాలీవుడ్ సినిమాలతో పాపులర్ అయ్యింది. 2005లో హజారోన్ ఖ్వైషీన్ ఐసీ అనే క్రైమ్ డ్రామాతో సినీ రంగంలోకి అడుగుపెట్టింది. మోడలింగ్ నుంచి హీరోయిన్ గా మారింది ఈ చిన్నది. హీరోయిన్ గానే కాదు నిర్మాతగానూ చేసింది. 2018లో సూర్మా అనే స్పోర్ట్స్ డ్రామాకు నిర్మాతగా వ్యవహరించింది. ఇటీవలే హౌస్‌ఫుల్ 5 సినిమాలోనూ కనిపించింది ఈ ముద్దుగుమ్మ. సినీ కెరీర్ లో చిత్రాంగదా సింగ్ తొమ్మిదేళ్ల పాటు సినిమాలకు దూరంగా ఉంది. ఆ సమయంలో ఎన్నో బ్లాక్ బస్టర్ హిట్స్ మిస్ చేసుకుంది. అలాగే గతంలో ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఆసక్తికర కామెంట్స్ చేసింది. కెరీర్ లో నేను ఎన్నో తప్పులు చేశాను. నేను ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకున్నా.. గ్యాంగ్‌స్టర్ సినిమా నేను రిజెక్ట్ చేశా.. అంతే కాదు తను వెడ్స్ మను సినిమాను కూడా నేను మిస్ చేసుకున్నా.. మంగల్ పాండే'లో అమీషా పటేల్ చేసిన పాత్రను కూడా నేను రిజెక్ట్ చేశా.. అని తెలిపింది. సినిమాలు నిరాశపరిచినప్పటికీ ఆమె నటనకు ఎప్పుడూ మంచి మార్కులే పడ్డాయి. కానీ కమర్షియల్‌గా పెద్ద హిట్స్ లేకపోవడం ఆమె కెరీర్‌కు మైనస్‌గా మారింది. ఇప్పటికి కూడా ఈ ముద్దుగుమ్మ సినిమాల్లో అవకాశాలు అందుకుంటుంది.



Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad "office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332